## ఘనంగా నాగులపంచమి వేడుకలు



8లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22, ఆగస్టు 2023 | 16 పేజీలు


## ఉమ్మడి కరీంనగర్ జిల్లా


# బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

**రెండు చోట్ల మినహా 10 స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థులే**

**హుజూరాబాద్ నియోజకవర్గంలో కొత్త అభ్యర్థికి చోటు**

**ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహం ఫలిస్తుందా..?**





వివరాలు 2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఉద్యమాల పురిటి గడ్డ, తెలంగాణ ఆశయ సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడు తనదైన ప్రత్యేకతను చాటుకుటోంది. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 119 స్థానాలకు గాను 115 ఎమ్మెల్యేల స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటనలో ఎప్పుడు తనదైన ప్రత్యేకతను చాటుకునే కేసిఆర్, రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీచేసే అభ్యర్థులను ముందుగానే ప్రకటించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులను ముందుగానే ప్రకటించిన ముఖ్యమంత్రి కేసిఆర్, అదే తరహాలో ప్రస్తుతం నియోజకవర్గాల వారీగా బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించి, ప్రత్యర్థి పార్టీలకు సవాల్ విసిరారనే చెప్పుకోవచ్చు ... గతంలో జరిగిన ఎన్నికల్లో కేసిఆర్ ముందస్తు అభ్యర్థుల వ్యూహం పలించి రెండు సార్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు.





2వ పేజీలో...

### అనుమతి లేకుండా పేలుడు పదార్థాలు

## నిల్వ ఉంచితే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పేలుడు పదార్థాలు అనుమతి లేకుండా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో జిలిటెన్ స్టిక్స్ నిల్వ ఉంచిన వ్యక్తి వివరాలు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ వెల్లడించారు.

### సమస్యలను పరిశీలించి

## పరిష్కరిస్తాం

**ప్రజావాణి కార్యక్రమంలో సమకూరిన 167 ఫిర్యాదులు, దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 167 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.గోపి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 167 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు.



2లో..

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్థానిక బంధంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలలోని పాఠ్య అంశాలను, విషయ పరిజ్ఞానంను విద్యార్థులో చర్చించ, వారికున్న విషయ పరిజ్ఞానంను పరిశీలించి, సంతోషం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

మొదటి పేజి తురువాయి..

మరి మూడవ సారి కూడా కేసిఆర్ ముందస్తు అభ్యర్థుల ప్రకటన, బీఆర్ఎస్ పార్టీకి కలిసి వచ్చి మూడవసారి తన పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించుకుని ముఖ్యమంత్రి అవుతారా ..? ఇక ఓటర్లు మాత్రమే ఈ విషయంలో వారి ఓట్ల ద్వారా క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 నియోజకవర్గాల అభ్యర్థులను కేసిఆర్ ప్రకటించారు. అందులో 10 నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను అభ్యర్థులుగా ప్రకటించి కేవలం రెండు స్థానాల్లో వేములవాడు, కోరుట్ల నియోజకవర్గాలకు సంబంధించిన సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మాత్రం చోటు కల్పించలేదు. హుజురాబాద్ నియోజకవర్గానికి కొత్త అభ్యర్థిని ప్రకటించారు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల్లో నూతన అభ్యర్థులను కేసిఆర్ ప్రకటించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల వివరాలు... కరీంనగర్ జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల అభ్యర్థులను సిఎం కేసీఆర్ ప్రకటించారు. అందులో కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగుల కమలాకర్, చొప్పదండి అభ్యర్థిగా సుంకే రవిశంకర్, మనకొండూరు అభ్యర్థిగా రసమయి బాలకిషన్, హుజూరాబాద్ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి, హుస్నాబాద్ అభ్యర్థిగా ఒడితల సతీష్‌బాబును ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్ ఉండగా హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి నూతన అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఈ సారి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించారు. జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో కొంత మంది ఎమ్మెల్యేల తీరుపై బహిరంగంగానే చర్చలు జరిగాయి. ప్రజలకు అసహనం కూడా వ్యక్తం చేశారు. ఈ విషయాలు అధిష్టానం దృష్టికి చేరాయి. అయితే ఇవేమీ లెక్కలోకి తీసుకోకుండా గులాబీ పార్టీ అధినేత సిట్టింగ్ ఎమ్మెల్యేలనే అభ్యర్థులుగా ప్రకటించారు.

పెద్దపల్లి జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పెద్దపల్లి నియోజకవర్గం నుండి దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం నుండి కొరుకంటి చందర్‌లు ఉండగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల టికెట్‌ను కూడా వీరికే పార్టీ అధినేత కేటాయించారు. అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో సొంత పార్టీ నేతలే కొంతమంది టికెట్ ఆశించి రెబల్స్ అవకాశాలు కనిపిస్తుండగా, దీంతో ప్రజల్లో కూడా వీరిపై కొంత అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తుంది. ఇక మంథని అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన పుట్ట మధుకి ఈసారి కూడా టికెట్‌ను కేటాయించారు. గతంలో మాదిరిగానే పుట్ట మధుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం పుట్ట మధు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ధర్మపురి నియోజకవర్గం కొప్పుల ఈశ్వర్, జగిత్యాల నియోజకవర్గం డాక్టర్ సంజయ్‌లకే ఈసారి కూడా ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించారు. ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు స్థానంలో తన కొడుకకు డాక్టర్ సంజయ్ రాబోయే అసెంబ్లీ ఎన్నికల టికెట్ కేటాయించారు. జిల్లాలో పెద్దగా సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థులను పార్టీ అధినేత మార్చకపోయినప్పటికీ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కొంత బలహీన పడిందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకు ప్రధాన కారణం జిల్లాలో ఉన్న ఉద్యమకారులకు పార్టీలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం అని స్పష్టం అవుతోంది.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ గతంలో పోటీ చేసిన సిట్టింగ్ స్థానాల్లో ఒకరిని అధిష్టానం మార్చింది. అందుకు ప్రధాన కారణం ఆ నేత ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించక పోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీంతో పాటు పార్టీలో కొంత మందికి విలువ ఇస్తూ, మిగిలిన నేతలను కార్యకర్తలను కలవడం లేదనే అపకీర్తిని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మూటగట్టుకొని, చివరకు తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ నియోజకవర్గంలో టికెట్ కొత్త అభ్యర్థిని వరించిది దీంతో వేములవాడ నియోజకవర్గం నుండి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చలిమెడ లక్ష్మి నరసింహారావు పోటీ చేయనున్నారు. ఇక సిరిసిల్ల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, గత రెండు సార్లు ఇక్కడే నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అంతే కాకుండా ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండరు అనే వాదన ఉన్నప్పటికీ నియోజకవర్గం ప్రజల అవసరాలను తీరుస్తూ, సంక్షేమ పథకాలు అందరికీ సమకూరుస్తున్నారనే మంచి ఖ్యాతి గడించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న 13 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత అభ్యర్థులను ప్రకటించిన వెంటనే, వారి మద్దతు దారులు సంబరాలు జరుపుకున్నారు. కానీ కొంత మంది ఆది నుంచి పార్టీకి విధేయులుగా ఉన్నప్పటికి వారికి టికెట్ ఈసారి కూడా దక్కలేదు. కొన్ని నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీకి సొంత కుపంటి తప్పేలా లేదు. పార్టీ అధినేత తీసుకున్న నిర్ణయంపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు ఏ విధంగా స్పందిస్తారో, ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో మరి ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

# మూడో సారి పెద్ది సుదర్శన్‌రెడ్డికి దక్కిన అవకాశం

### ఆనందోత్సవాల మధ్య బిఆర్ఎస్ శ్రేణులు

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మూడోసారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కడంతో నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. డివిజన్‌లోని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి 1974 ఆగస్టు 6న అమృత రాజిరెడ్డి దంపతులకు జన్మించాడు. స్థానిక విద్యాభ్యాసం నల్లబెల్లిలో పూర్తి చేసిన అనంతరం 1991లో వరంగల్‌లోని మహబూబీయా కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు కలిగిన పెద్ది సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించాడు. నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పెద్ది బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కూడా పదవి చేపట్టి కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకుల మన్ననలను పొందారు. ఇదిలా ఉండగా కేసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా ఉద్యమాన్ని ప్రారంభించడంతో పెద్ది కేసిఆర్‌ను స్వాగతించి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. అదే సంవత్సరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లబెల్లి జడ్పిటిసిగా గెలుపొంది జడ్పిఫ్లోర్‌లీడర్‌గా కొనసాగారు. 2004 డిసెంబర్‌లో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఉమ్మడి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా 2005 చివరిలో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా 8 సంవత్సరాలు పార్టీకి సేవలు చేస్తూ సారథ్యం వహించారు. 2006 నుంచి 14 వరకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా కొనసాగుతూ కేసిఆర్ చేపట్టిన ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉంటూ వారి కుటుంబానికి అతి దగ్గర సన్నిహితునిగా ఉంటూ అనతి కాలంలోనే ఉద్యమనేతగా రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందాడు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం చేపట్టిన మహాగర్జన సభను వరంగల్‌లో నిర్వహించి ప్రపంచ ప్రఖ్యాతి పొందాడు. వరంగల్ జిల్లా కేంద్రంగా జరిగిన అన్ని కార్యక్రమాలు, సభలకు సుదర్శన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి అప్పటి స్వాతంత్ర్య అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతిలో 18376 ఓట్ల తేడాతో ఓడిపోయాడు అయినప్పటికి ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను గుర్తించి సివిల్ సప్లయ్ రాష్ట్ర చైర్మన్‌గా నామినేటెడ్ పోస్టును ఇచ్చారు. తన పదవిని ఎంతో సమర్థవంతంగా చేపట్టిన పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులకు సేవలు చేశాడు. 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండో సారి టిక్కెట్ పొంది టిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై 16949 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇదే సంవత్సరంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దొంతిని శాసన సభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా నియమించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ ఇతర జిల్లా మంత్రుల సహకారంతో పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గానికి భారీ నిధులతో పాటు ప్రత్యేకమైన పతకాలు మంజూరి చేయిస్తూ అభివృద్ధికి దోహదపడుతున్నాడు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసిఆర్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సోమవారం రోజు 115మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేటకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఖరారు చేయడం ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాత్రం వచ్చే ఎన్నికల్లో లక్ష్య ఓట్ల మెజారిటీతో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### నల్లబెలిలో....

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మరోమారు నర్సంపేట ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ నుండి అవకాశం ఇవ్వడంతో పాటు జాబితాలో పేరును ప్రకటించడంతో మండలంలోని అన్ని గ్రామాలలో



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన బాణాసంచాపేల్చి అంబరాన్ని అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు. మేడపల్లి రాంపూర్ జంట గ్రామాలలో మాజీ ఎంపిపి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మూడో సారి టిక్కెట్ రావడంతో నెక్కొండ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, జడ్పిటిసి సరోజ హరికిషన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, సంగాని సూరయ్య, కారింగుల సురేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం

మొదటి పేజి తురువాయి..



సమస్యల పరిష్కారం కొరతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 167 దరఖాస్తులను స్వీకరించగా అందులో తహసిల్దార్ కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 17, తహసిల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 14, తహసిల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 12, జిల్లా పంచాయతీ కార్యాలయం 11, ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 113 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజి తురువాయి..



ప్రాథమిక పాఠశాల వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పరిశీలిస్తూ, తల్లిదండ్రులతో తరుచూ సమావేశమవుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలపై వివరించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ తదితరులున్నారు.

### అనుమతి లేకుండా పేలుడు పదార్థాలు

# నిల్వ ఉంచితే కఠిన చర్యలు

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా నివాసంలో ఎలాంటి అనుమతులు,లైసెన్స్‌లు లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచితే చర్యలు తీసుకొబడుతాయని అన్నారు.సంబందించిన లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలని అన్నారు.చిన్న బోనాల చెందిన బంగాయ్య అనే వ్యక్తి ఇంటి దగ్గర అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉన్నాయని అన్నారు. కంప్రెషర్ ట్రాక్టర్‌లో 157 జిటిటెన్స్ స్టిక్స్ వాటిని పెల్చుడానికి వైరు నిల్వ ఉంచడం జరిగిందని వాటిని పోలీస్ అధికారులు స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు. నిందుతుడు తిరుపతి వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు, తిరుపతిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

**ఉత్తరప్రదేశ్ బిజెపి ఎమ్మెల్యే పి.ఎన్ పాఠక్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



అధికారమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే పి.ఎన్ పాఠక్ అన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి అధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాఠక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ అవినీతి పాలన, కుటుంబ రాజకీయాలకు వ్యతిరేఖమన్నారు. అచరణ సాధ్యం కాని హామీలతో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. దళిత ముఖ్యమంత్రి, డబుల్‌బెడ్ రూము ఇళ్ళు, ఉచిత ఎరువుల పంపిణీ, నిరుద్యోగ బృతి, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ పథకాలు అమలులో ప్రజలను మోసం చేసిందన్నారు. టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజితో నిరుద్యోగుల జీవితాలు నాశనం చేసిందన్నారు. కుటుంబ పాలన, అవి నీతి పాలన అంతం కావాలంటే రానున్న ఎన్నికలలో బిజెపిని బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ రావు, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూర్య, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, నాయకులు రాజేష్, కిషన్, సంకిటి రవీందర్ రెడ్డి, నేదరి సాయి క్రిష్ణ, జక్కుల సతీష్, పల్లె మోహన్ రెడ్డి, పేరు అంజయ్య, చింతకింది కిషోర్‌కుమార్, రాచర్ల అంజి, పోరెడ్డి మల్లేష్, అమర్‌నాథ్, వర్ద రాము, కాటం నర్సింహరెడ్డి, లతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ ఉద్యమకారులకు ఘన సన్మానం

గంగాధర ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిల్మ్‌భవన్‌లో తెలంగాణ విద్యా చైతన్య వేదిక అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, గౌరవ సలహాదారు అమరగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ విద్యా చైతన్య వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు 373 జయంతిఉత్స వాలను పురస్కరించుకుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన గౌడ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌బాబు గౌడ్‌లు ముఖ్యఅథితులుగా హజరై మాట్లాడారు. గౌడులు ఐక్యతతో రాజకీయంగా ఎదగాలని అన్నారు. జనాబా దామాషా ప్రకారం రాజకీయంగా ఎదగడానికి సీట్ల కోసం పోరాడాలని తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ప్రథమ చికిత్స వైద్యుడు సీనియర్ జర్నలిస్టు డా. మంద వేణుగోపాల్ గౌడ్‌మాట్లాడుతూ తనకు గౌరవంగా ఆత్మీయంగా సన్మానించిన గోపా, గౌడ కులస్తులు గౌడ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు వివిధ గౌడ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు గుగ్గిళ్ల శ్రీనివాస్ గౌడ్, కలర్ సత్తన్న గౌడ్, సుడా డైరెక్టర్లు మంద రమేష్ గౌడ్, వల్లాల శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లిచంద్రశేఖర్‌గౌడ్, మాచర్ల ప్రసాద్‌గౌడ్, మాచర్ల అంజయ్య గౌడ్, యాగండ్ల అనిల్‌కుమార్ గౌడ్, తాళ్లపల్లి హరిష్‌కుమార్ గౌడ్, పంపనూరి మల్లేశం గౌడ్, కోడూరి పరుశురాం గౌడ్, మల్యాల రాజాగౌడ్, బుచ్చయ్య గౌడ్, లక్ష్మినారాయణ గౌడ్, గోప రాష్ట్ర ఉపాధ్యాక్షులు ముద్దగౌని రాంమోహన్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు యల్లకంటి మీరయ్యగౌడ్, మాదు సైదులు గౌడ్, జగిత్యాల జిల్లా గోపా అధ్యక్షులు దుర్గపు రవీందర్ గౌడ్, సిరిసిల్ల జిల్లా గోప ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మినారాయణ గౌడ్, జగిత్యాల కోశాధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, తీగల మల్లికార్జున్ గౌడ్, జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షులు బాలుసాని సత్తయ్య గౌడ్, ప్రథమ చికిత్స వైద్యుడు సీనియర్ జర్నలిస్టు డా. మంద వేణుగోపాల్ గౌడ్, రవికుమార్ గౌడ్, యాగండ్ల చిరంజీవి గౌడ్, మెరుగురాజు గౌడ్, గౌరయ్య గౌడ్, మల్లికార్జున్ గౌడ్, చంద్రయ్య గౌడ్, లాలయ్య గౌడ్, హజరయ్యారు. వివిధ ప్రధాన పార్టీల నాయకులు తెలంగాణ ఉద్యమంలోపాల్గోన్న గౌడ ఉద్యమకారులు పాల్గోని ప్రసంగించారు. ఈ సమావేశం అనంతరం ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్యే రసమయిని కలిసిన పోలాడి రామారావు

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను మర్యాదపూ ర్వకంగా పోలాడి రామారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌కు రాబోయే శాసనసభ ఎన్నికల్లో మానకొండూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించడం పట్ల ప్రజాసంఘాల తరఫున ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రైతు నాయకుడు పోలాడి రామారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్‌కు రామారావు శాలువా కప్పి సన్మానం చేపట్టారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా ఇప్పటికే వరుసగా రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడం రసమయి బాలకిషన్ పనితీరుకు నిదర్శనమని ఇది తెలంగాణ ఉద్యమ కారుడికి దక్కిన అరుదైన గౌరవం అని, నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా పాటు పడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న రసమయి బాలకిషన్ మూడవసారి కూడా ఘన విజయం సాధించి మరింత ఉన్నత పదవి అలంకరించాలని పోలాడి రామారావు ఆకాంక్షించారు.

# కౌశిక్ రెడ్డి సైనిక దళం ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్ హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కౌశిక్ రెడ్డి కి కేటాయించడం పట్ల జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి సైనిక దళం వ్యవస్థాపకులు బండి నాగరాజు ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయడానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి టికెట్ ఇచ్చినందుకు గాను పాడి కౌశిక్ రెడ్డి సైనిక దళం మడిపల్లి తరఫున సిఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపి వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ అన్న సైనిక దళం వ్యవస్థాపకులు బండి నాగరాజ్‌తో పాటు గౌరవ అధ్యక్షులు బోనగాని శ్రీనివాస్, ఐలోని సాంబశివ రెడ్డి, అప్పాల మధు, మాచర్ల సదానందం, యువ నాయకులు రెహమాన్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కౌశిక్ రెడ్డి అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# ఇరువర్గాల యువకుల ఘర్షణ

## - 20 మందిపై కేసు నమోదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వివాహ వేడుకల్లో ఇరువార్గాల యువకుల మధ్య జరిగిన ఘర్షణలో 20 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ సోమవారం తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఆదివారం రాత్రి పెండ్లి భరత్‌లో ముస్తాబాద్ మండలానికి చెందిన కొంత మంది యువకులు మరియు నర్మాల గ్రామానికి చెందిన యువకులు ఘర్షణ పడినట్లు తెలిపారు. ఇరువర్గాలకు చెందిన యువకులు కర్రలతో కొట్టుకోవడంతో ఇరువురి ఫిర్యాదు మేరకు 20 మందిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. డీజెను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే తాగుడుకు అలవాటై గోడువలలో తలదూర్చి కేసుల పాలు కావద్దని ఎస్సై యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్యార్థులైన యువకులంతా ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుని దాన్ని సాధించాలని కోరారు. ఇక ముందు ఇలాంటి ఘర్షణలలో పాల్గొని బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని కౌన్సిలింగ్ ద్వారా యువకులకు హితవు పలికారు.

## నేరాలు-దారుణాలు

# ఉరేసుకుని విద్యార్థి మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన గాజుల శివ కుమార్ హుస్నాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ వొకేషనల్ చదువుతున్నాడు. చదువుపై ఇష్టం లేక ఇంటికాడ ఉంటున్నాడు. తల్లిదండ్రులు ఒత్తిడి తేగా మన స్థాపానికి గురై సోమవారం తెల్ల వారుజామున చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు. మృతుడి తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

# దాసరికి టికెట్ కేటాయించడంతో ఓదెలలో నాయకుల సంబరాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచ కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం కేసీఆర్ దాసరి మనోహార్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్దిని చూసి వారికి మూడవ సారి పార్టీ టికెట్టు ఇచ్చినందున కేసీఆర్, కేటిఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే దాసరిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, ఆలయ కమిటి మాజీ ధర్మకర్త చింతం వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి చింతం మొగిళి, ఏఎంసి డైరెక్టర్ బుద్దె కుమార్, నాయకులు రామస్వామి, రాయమల్లు, ఎల్లయ్య, పోశెట్టి, నరసింగం, మహేందర్, శివయ్య, సర్వర్, రాజు, స్వామి, శంకరయ్య, నూతి శంకరయ్య, లక్ష్మణ్, సదానందం, రాజేశం, శ్యామ్, కుమార్, శ్రావణ్, ఓదెలు, కనకయ్య, సమ్మయ్య, రమేష్, రాయమల్లు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోసారి హుస్నాబాద్ రేసులో బిఆర్ఎస్ అభ్యర్థిగా సతీష్ కుమార్

సైదాపూర్, ప్రభాత వార్త:



హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వొడితల సతీష్ కుమార్ ను తెలంగాణ భవన్‌లో సిఎం కేసీఆర్ ప్రకటిం చడంతో సైదాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు కొత్త రాజిరెడ్డి, సుమలత - అశోక్, బత్తుల కొమురయ్య, కొండ గణేష్, పాపయ్య, యుగేందర్ రెడ్డి, పద్మజ కొమురయ్య, ఎంపిటిసి సభ్యులు భాగ్య ఓదెలు, వివిధ గ్రామ యువ నాయకులు కొయడ రాజేందర్, నమిండ్ల రవీందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మి నారాయణ, చింతం యాదగిరి, బత్తుల మోహన్, మోహన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా సంజయ్‌కుమార్

### సంబురాలు జరిపిన బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా



ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌ను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేశారు. కోరుట్ల ఎమెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 4సార్లు గెలువగా ఈ సారి తన తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌కు టికెట్టు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రిని విన్నవిం చుకున్నారు. కాగా ఈ రోజు బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంజయ్‌కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపి ణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.



డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్

తల్లిదండ్రులు : కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు (కోరుట్ల నియోజకవర్గ ఎమెల్యే)- సరోజన

జననం : 19-10-1976, గ్రామం రాఘవపేట్, మల్లాపూర్ మండలం

విద్య : 1991లో ఎస్సెస్సీ త్రివేణి అకాడమీ, మద్రాస్‌లో పూర్తి, ఇంటర్మీడియట్ : 1993లో విజ్ఞాన్ కళాశాల, గుంటూర్‌లో ఇంటర్ పూర్తి చేశారు.

ఎంబీబీఎస్ : బీఎం పాటిల్ మెడికల్ కళాశాల, బీజాపూర్‌లో 1999లో మెడిసిన్ పట్టభద్రుడైనారు.

ఎంఎస్(ఆర్థో) : జెఎస్ఎస్ మెడికల్ కళాశాల మైసూర్‌లో ఎంఎస్ చదివి 2003లో పూర్తి చేశారు.

ఫెలోషిప్ : చొన్నాం యూనివర్సిటీ సౌత్ కొరియా, సింగపూర్ జనరల్ ఆస్పత్రి, డెన్మార్క్స్‌లో 2006-2008వరకు స్పయిన్ ఫెలోషిప్ చేశారు.

వర్క్: నిమ్స్ హైదరాబాద్, చల్మెడ కరీంనగర్, యశోద హైదరాబాద్‌లో చీఫ్ కన్సల్టెంట్-స్పయిన్ సర్జన్

వివాహం : 04-12-2003, సతీమణి : దీప్తి,

# నైతిక ఓటింగ్ పెంపుదలలో వయోవృద్ధులే కీలకం

### -ఆర్డీఓ రాజేశ్వర్

కోరుట్ల, ప్రభాతవార్త



ఓటరు నమోదు, ఓటింగ్‌లో నైతిక విలువల, ఓటింగ్ శాతం పెంపుదలలో సీనియర్ సిటిజన్స్ కీలకమని ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఏ ఒక్క అర్హులైన వ్యక్తి ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోకూడదని, అత్యధిక శాతం ఓటింగ్ నమోదు కావాలనే ఆలోచనలతో వివిధ వర్గాల వారికి ఎలక్షన్ ప్రక్రియపై అవగాహన పెంపొందించడంలో భాగంగా సీనియర్ సిటిజన్స్ దినోత్సవమన్నారు. ఈ సారి ఎన్నికల్లో సీనియర్ సిటిజన్స్ అనుకూల పోలింగ్ స్టేషన్‌ల తయారీలో భాగంగా అన్ని పోలింగ్ స్టేషన్‌లలో రాంప్, వీల్‌చైర్స్, వాహన సౌకర్యం, సహాయకుల ఏర్పాటు చేయనున్నాము. 80సంవత్సరాలు దాటి పోలింగ్ స్టేషన్‌కి వచ్చి ఓటు వేయలేని వయోవృద్ధులకు, దివ్యాంగులకి ఇంటి దగ్గర నుండే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని ఇంటి నుండి వినియోగించుకునే అవకాశం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇట్యాల కిషన్, సీనియర్ సిటిజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బ శివానంద్‌లతో పాటూ సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 20వేల విరాళం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి మండల రైతు సంఘ అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి రూ. 20వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి తనవంతు సహాయంగా రూ. 20వేలు అందజేయడం జరిగిందని, శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రాయికల్, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటూ మండలంలోని కొత్తపేట్, వీరాపూర్, ఇటిక్యాల, కుమ్మరిపల్లి, రామాజీపేట్ గ్రామాలకు చెందిన బీజేపీ, భజరంగ్ దళ్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారి ఎమెల్యే స ంజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులకై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, ఎంపీపీ సంధ్యారాణిసురేందర్‌నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎఎంసీ చైర్మెన్ మారంపల్లి రాణిసాయికుమార్, ఎఎంసీ వైస్ చైర్మెన్ బర్కం మల్లేష్, పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఇంతియాజ్, రాంమూర్తి, హరీష్‌రావు, రాజరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్మెడ ప్రకటనతో మండలంలో సంబురాలు

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ ఎమెల్యే అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీనర్సింగారావును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో మండల నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మండల రైతు సంఘ అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడీల గంగాప్రసాద్ మాట్లాడుతూ చల్మెడ లక్ష్మీనర్సింహారావును ఎమెల్యే అభ్యర్థిగా రావడం మండల కార్యకర్తలో ఆనందం వెల్లి విరిసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో లక్ష్మీనర్సింగరావును గెలుపించుకుందామన్నారు. అనంతరం టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయులు మామిడిపల్లి రవి, శ్రీరాములు, ప్రతాప్‌రెడ్డి, దశగౌడ్, స్వామి, శేఖర్, తిరుపతిరెడ్డి, రాజు, జలేందర్, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎంపిడివో కుటుంబాన్ని పరామర్శించిన ఫిషరీస్ చైర్మన్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిమ్మాపూర్ ఎంపిడివో చింతల రవీందర్ రెడ్డి తల్లి చింతల రాదమ్మ గత ఆరు రోజుల క్రితం మృతి చెందగా సమాచారం అందుకున్న రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ రెడ్డి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని తన మిత్రుడైన ఎంపిడివోతో పాటు అతని తమ్ముడు మాజీ విండో చైర్మన్ సంపత్ రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# నాగ పంచమి వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



నాగుల పంచమి సందర్భంగా మండలంలోని నాగులపేట నాగులమ్మ అలయంలో నాగ పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయా గ్రామాల్లో అడపడుచులు భక్తి శ్రద్ధలతో నాగులమ్మ పుట్ట వద్దకు చేరుకొని పూజ చేసి నైవేద్యం,పాలను పుట్టలో సమర్పించారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామాల మహిళలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే నాగులపంచమి వేడుకలను సోమవారం ఘనంగా పండవగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని గంగంపేట్ ఏరియాలోని మహదేవస్వామి ఆలయం, అయిలాపూర్‌రోడ్‌లోని పెద్దమ్మ ఆలయం, నక్కలగుట్ట ప్రాంతంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం, స్థానిక సాయిబాబా ఆలయంతో పాటూ పలు వార్డులోని ఆయా ఆలయాల వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని, పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీగుండు వెంకటేశ్వర్‌రావు స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలు జరిగాయి. అన్నదమ్ములకు అక్కచెల్లెలు కండ్లు కడిగి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్: మండల కేంద్రంలోని పాటూ మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండలంలోని కొత్తపేట్ గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర నాగాలయంలో పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మీ నరసింహాస్వామి విగ్రహ ప్రతిష్టాపన

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహాస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ రాజన్న సిరిసిల్లా జిల్లా కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పాల్గొనగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుకునూరి వంశం, ఆలయ నిర్వాహకులు గంగనర్సయ్య, లింబాద్రి, రమేష్, లింబన్న, పులి శిరీషహరిప్రసాద్, కల్లెడ గంగాధర్, జువ్వాడి రవీందర్, జవ్వాజి ఆదిరెడ్డి, రవి, రాజం, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో మార్పు రావాలి ...మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలి

**-బోనమెత్తిన ఎఎన్ఎంలు - రెగ్యులర్ చేయాలని నిరసన**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం జూలైలో ఎఎన్ఎంల రిక్రూట్మెంట్లు కోసం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ను రద్దు చేసి 16 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎంలు తమ సర్వీస్ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ 6 రోజులుగా జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం బోనాలు ఎత్తి ఎఎన్ఎంలు రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు. బోనాలు ఎత్తుకొని సమ్మె శిబిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎఎన్ఎంలు ప్రభుత్వ తీరును నిరసిస్తూ కొద్దిసేపు నిరసన తెలి పారు. ఇతర ప్రభు త్వ శాఖల్లో పనిచేసిన వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన మాదిరిగా మమ్మల్ని కూడా గుర్తించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధురిమ కోరారు. మా డిమాండ్లు నెరవేర్చాలని గత కొన్ని రోజులుగా నిరసన తెలుపు తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మధురిమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన కెసిఆర్ మాట నిలబెట్టుకోవడం లేదని మండిపడ్డారు. నోటిఫికేషన్ రద్దు చేసి, ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని మధురిమ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎంలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడితే హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. నిరసనలో ఎలిజబేత్ రాణి, రమాదేవి, మేరి, పి. శిరీష, ఏ. పద్మ, కోమల, శిరీష, జమున, శారద, చిలుకమ్మ, నీరజ, స్వరూప, గణిత, ఊర్మిళ, సరోజ, రజిత, సరోజ, సౌజన్య, సుశీల, సునీత, సధ్య, జయపద్ర, పుష్ప, సమతా, రజితబాయి, సుమలత, భాగ్య, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వయోధికులకు ఆసరాగా ప్రభుత్వం

**సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్రంలో సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధుల) సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు వెళుతున్నారని, ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిన కేంద్రం వయోధికుల సంరక్షణ చట్టాన్ని పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పకడ్బంధీగా అమలు చేస్తున్నదని, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలో నేతాజీ కళాశాల సమావేశ మందిరంలో జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం వేడుకలను తెలంగాణ ఆల్సీనియర్ సిటిజన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్కు కరోనా కాలంలో సేవలు అందించిన 16 మందిని హరి అశోక్ కుమార్, జి ఆర్ దేశాయ్లు సన్మా నించారు. జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్ మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం వయోధికుల ప్రాణాలకు, ఆస్తులకు పోలీస్ శాఖ సంపూర్ణ రక్షణ కల్పించాలని, అందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్లో సీనియర్ సిటిజన్స్ ప్రతనిధులు, స్టేషన్ అధికారితో కూడిన వాలంటరీ కమిటీ ఏర్పాటు సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్కు మంత్రి ఆదేశాలు జారీ చేశారని, త్వరలో ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో వయోధికుల రక్షణ చట్టం అమలుకు జగిత్యాల ఆర్డీవో కె. నర్సింహ మూర్తి, కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్, మెట్పల్లి ఆర్డీవో దూలం మధులు పకడ్బంధీగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సులో జిల్లా ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్రెడ్డి, ఎండి యాకూబ్, సింగం గంగాధర్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, మహిళా కార్యదర్శి బి. కరుణ, సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి. అశోక్రావు, సత్యనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సతీష్రాజు, కార్యదర్శి మానాల కిషన్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షుడు పంబాల రాంకుమార్, ప్రజాపక్ష సమితి జిల్లా కన్వీనర్ సిరిపురం మహేంధర్, యువజన సంఘాల జెఎసి జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్కుమార్, మహిళా జెఎసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బండారి విజయ్, బిసి జెఎసి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు క్యాస రఘునందన్రెడ్డి, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి వి. పురుషోత్తమరావు, నాగఉల కిషన్గౌడ్, సయ్యద్ యూసుఫ్, ఎండి ఎక్బాల్, మండలాల, గ్రామాల సీనియర్ సిటిజన్స్, వివిధ మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో భక్తుల సందడి

ధర్మపురి,ప్రభాతవార్త :



శ్రావణమాసం సోమవారం పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గల శివాలయాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో ఆయా ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు, స్థానిక భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని శివునికి పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు భక్తులు స్థానిక అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయాల్లో భక్తుల సందడి కనిపించింది.

## బిఆర్ఎస్ మండల అడ్వయిజర్ కమిటి సభ్యుల నియమాకం

పెగడపల్లి - ప్రభాతవార్త :

బిఆర్ఎస్ మండల అడ్వయిజర్ కమిటి సభ్యులుగా మండలానికి చెందిన నాయకులు గోలి సురేందర్ రెడ్డి, పూల్లూరి సత్యనారయణ, బోదనపు రామచంద్రం, వోరుగంటి రాజశేఖర్ రావు, తాటిపాముల రాజులను నియమిస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉత్వర్యులు జారీ చేశారు.

## వైభవంగా నాగుల పంచమి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నాగుల పంచమి వేడుకల్ని భక్తులు వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం వేళలో మహిళలు స్థానిక లక్ష్మినరసింహస్వామి ఆలయంతో పాటు శివాలయాలను దర్శించుకొని కానుకలు సమర్పించారు. అనంతరం నాగదేవతకు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు.

## కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించాలని రామాలయంలో పూజలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కనపర్తి రామాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని సిఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ సోమవారం ఆ గ్రామశాఖ అధ్యక్షుడు తాటికొండ శేషి ఆధ్వర్యంలో సుమారు 50 మంది 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్యాం సుందర్ రెడ్డి, ప్రకాష్, వెంకటేష్, పర్లపల్లి తిరుపతి, తాడిగొప్పుల అశోక్, చెప్యాల రమేష్, చరణ్, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గుండేటి రాజుకు కళాసేవా పురస్కారం

**-నేడు కరీంనగర్లో ప్రధానం**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాలకు చెందిన ప్రముఖ కళాకారుడు, కళాశ్రీ అధినేత గుండేటి రాజు కళా సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త నిర్వహణలో మంగళవారం కరీంనగర్లో ప్రపంచ జానపద కళోత్సవాల సందర్భంగా ఫిలిం భవన్లో నిర్వహించే కార్యక్రమంలో గుండేటి రాజు చేస్తున్న కల సేవాకు కళ సేవా పురస్కారం ప్రధానం చేయనున్నారు. 2023గాను ప్రధానం చేస్తున్నట్లు కరీంనగర్ ఫోక్ట్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు జి. కృపాదానం తెలిపారు. ఈ అవార్డు పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్కుమార్, సీనియర్ పాత్రికేయులు టివి సూర్యం, సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల ప్రెస్క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అలిశెట్టి రాజు, బోనగిరి దేవయ్య, బి. ఆనందరావు, ఒడ్నాల రాజశేఖర్, కవయిత్రులు మద్దెల సరోజన, కటుకం కవిత, అయిత అనిత, తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## జగిత్యాల-పెద్దపల్లికు బస్సులు

**-ప్రయాణికుల సౌకర్యార్థం రేపే ప్రారంభం**

**-జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల-పెద్దపల్లి జిల్లాల మధ్య ఆర్టీసి బస్సులను నడుపుతున్నట్లు అట్టి సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు. జగిత్యాల-పెద్దపల్లి జిల్లాల మధ్య ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను ఈనెల 23న ప్రారంభిస్తున్నామని సోమవారం ప్రకటనలో డిఎం తెలిపారు. బుధవారం నుండి జగిత్యాల, పెద్దపల్లి రూటులో పల్లెవెలుగు బస్సులు ఉదయం 9 నుండి రాత్రి గంటల వరకు బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని, వీటిలో అన్ని రకాల రాయితీ పాసులు చెల్లుబాటవుతాయని వివరించారు. అలాగే టి9-30, టి9-60 టిక్కెట్లు కూడా వర్తిస్తాయని, ప్రజలు బస్సుల్లో ప్రయాణించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం వెంకట నర్సప్ప కోరారు.

## ఘనంగా మార్కాండేయ పురాణం గ్రంథావిష్కరణ

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ భక్త మార్కాండేయ దేవాలయంలో సత్సంగం 16వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మార్కాండేయ పురాణం గ్రంథావిష్కరణ ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విషుశర్మ ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, రుద్రంగి గోపాలకృష్ణశర్మ, చేతుల మీదుగా జరిగింది. నాగుల పంచమి సందర్భంగా ఒకవైపు మాతలు నాగ పూజలు చేస్తుండగా, మరోవైపు సత్సంగ్ సభ్యులు భజనలు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, తాటిపాముల వినోద్, భోగరాజు, మానపురి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, పాంపట్టి రవీంధర్, కస్తూరి శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్కుమార్, గుడికందుల వెంకన్న, ఆలయ డైరెక్టర్లు, బొద్దున రాజేష్, మాన్య రమేష్, చెట్టిపల్లి గణేష్, రాజేంధర్, గుండేటి స్వరాజ్యలక్ష్మి, మాన్య శబరి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధ నేపథ్యంలోనే...మహ్మద్ రజాక్ హత్య..?

## -నలుగురు నిందితులుగా గుర్తింపు...ఇద్దరి అరెస్ట్-పరారీలో మరో ఇద్దరు

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



ఈనెల 16న జరిగిన మహ్మద్ రజాక్ హత్య కేసులో పోలీసులు విచారణ జరిపి నిందితులుగా మెట్‌పల్లి పట్టణంలోని గాజులపేటకు చెందిన మహ్మద్ సులేమాన్, అతని తమ్ముడు మహ్మద్ లతిఫ్, మరికొంత మందిగా నిర్ధారించారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ మాట్లాడుతూ మహ్మద్ సులేమాన్ భార్య అతనితో గొడవపడి తన పుట్టింటికి వెళ్ళగా, గతంలో పలుమార్లు పంచాయితీలో జరిగాయి. అలాగే ఈనెల 06న మరోసారి పంచాయితీ జరగగా అట్టి పంచాయితీలో అతని భార్య తరుపున వచ్చినటువంటి మహ్మద్ రజాక్, సులేమాన్‌ని అవమాన పరచడం, అతని భార్యతో చనువుగా మెదలడం వలన నిందితుడు అయిన సులేమాన్ అతనిపై కక్ష పెంచుకుని తన భార్య కాపురానికి రాకపోవడానికి మృతుడే కారణమని, మృతుడే తన భార్యతో చనువుగా ఉంటున్నాడానికి నిర్ధారించుకుని మృతున్ని చంపితేనే తన భార్య కాపురానికి వస్తుందని అతనని చంపాలని నిర్ణయించుకున్నాడాని తెలిపారు. అతనిని చంపడం తన ఒక్కడి వల్ల కాదని తన తమ్ముడైనటువంటి మహ్మద్ లతిఫ్‌కి విషయం తెలుపగా, లతిఫ్ అందుకు ఒప్పుకుని అతని చిన్ననాటి స్నేహితుడైన జక్కం భూమేష్‌కి విషయం చెప్పగా, భూమేష్‌కూడా దానికి సరే అని తన తమ్ముడు సాయికి తెలిపి అందరూ కలిసి మృతుడుని చంపాలని పథకం వేసినట్లు తెలిపారు. వారు అనుకున్న విధంగా ఈనెల 16న సాయంత్రం సుమారు 6గం.ల సమయంలో మృతుడు కిరాయికి ఉన్నరూం వద్ద వేచి చూస్తుండగా మృతుడు అక్కడికి రాగానే వారందరిని చూసి అనుమానంతో తన స్నేహితులకు ఫోన్‌లో సమాచారం అందించే తరుణంలో వెంటనే నిందితులు మహ్మద్ రజాక్‌ను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని రేగుంటకు వెళ్ళే దారిలో గల రైల్వే బ్రిడ్జి సమీపానికి తీసుకెళ్ళినారు. అక్కడ సాయి ఎవరైనా వస్తున్నారో లేదో గమనిస్తుండగా సులేమాన్ రజాక్ రెండు చేతులు గట్టిగా పట్టుకోగా భూమేష్, లతిఫ్‌లు ప్లాన్ ప్రకారం కత్రలతో రజాక్‌పై విచక్షణ రహితంగా దాడి చేయగాఅంతలోనే అటు వైపు ఎవరో వస్తున్నారాని గమనించి రజాక్‌ను అక్కడే వదిలి పారిపోయారు. అనంతరం కొందరు వ్యక్తులు గాయపడిన రజాక్‌ను ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్న రజాక్ ఈనెల 19న మృతి చెందాడు. కాగా ఈనెల 20న మెట్‌పల్లి బస్టాండ్ వద్ద నిందితులు మహ్మద్ సులేమాన్, లతిఫ్‌లు పారిపోతుండగా పోలీస్ సిబ్బంది గమనించి పట్టుకుని ఈనెల 21న పోలీస్ స్టేషన్‌లో రిమాండ్‌కు పంపారు. మిగతా నిందితులు జక్కం భూమేష్, సాయిలు పరారిలో ఉన్నారు. కాగా మిగతా నిందితులు కోసం రెండు పోలీస్ బృందాలు గాలింపు చర్యలు మెదలుపెట్టినట్లు తెలిపారు.

# మెట్‌పల్లిలో యువకుడి దారణ హత్య

## -నిందితులను వెంటనే ఆరెస్ట్ చేయాలని ధర్నా...నిరసన

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గంలో గత కొన్ని రోజుల నుంచి వరుసగా జరుగుతున్న హత్యలతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి కన్నం సతీష్(26) అనే యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణానికి చెందిన కన్నం సతీష్ స్నేహితుడు నిఖిల్‌తో కలిసి పట్టణ శివారులోని బార్‌కు వెళ్ళి బీరు కొనుక్కుని సమీపంలో మద్యం తాగుతుండగా అదే సమయంలో పట్టణానికి చెందిన జక్కం రాజేష్, పిట్ల నవీన్‌లు తమ ద్విచక్ర వాహనంపై అక్కడికి



వచ్చి జక్కం రాజేష్ పాత గొడవలను మనస్సులో పెట్టకుని సతీష్‌తో మాట్లాడాలని చెప్పి కొద్ది దూరం నడుచుకుంటూ తీసుకెళ్ళి కట్టెలు, ఇటుకలతో కొట్టి అతి దారుణంగా హత్య చేశారు. అడ్డు వచ్చిన సతీష్ స్నేహితుడు నిఖిల్‌పై దాడి చేయగా స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. వెంటనే నిఖిల్ పోలీసులకు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాడు. వెంటనే సంఘటన స్థలంకు ఎస్సై శ్యామ్‌రాజ్ పరిశీ లించి రక్తం మడుగులో పడి ఉన్న సతీశ్‌ను మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలిం చగా అప్పటికే మృతి చెంది ఉన్నాడాని వైద్యులు ధృవీకరి ంచారు. మృతుడికి భార్య, 18నెలల ఒక కుమారుడు, 2నెలల కుమారుడున్నారు. మృతుడు తండ్రి కన్నం రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా సిఐ లక్ష్మినారాయణ సంఘటన స్థలంను పరిశీలించి వివరాలు సేకరించారు. సతీష్ హత్యకు పాల్పడిన వ్యక్తులను వెంటనే ఆరెస్ట్ చేయాలని బంధువులు, కాంగ్రెస్ నాయకులు మృతదేహం ఉన్న అంబులెన్స్‌లతో ర్యాలీగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్దకు చేరుకుని అక్కడ బైఠాయించి ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే ఆరెస్ట్ చేసి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరం చంద్, మృతుడు బంధువులు డిమాండ్ చేశారు. ఈమేరకు కొమొరెడ్డి కరం చంద్ మాట్లాడుతూ వారం వ్యవధిలోనే మెట్‌పల్లి పట్టణంలో వరుస హత్యలు జరగడంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారాని ఆరోపించారు. పట్టణంలో జరుగుతున్న నేరాలపై పోలీసులు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాత్రి పెట్రోలింగ్ నిర్వహించి నేరాలను ఆదుపులో ఉంచాలన్నారు.

# ఆర్టీసి గమ్యం ఆప్‌ను వినియోగించుకొండి

మల్లాపూర్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఆర్టీసి డిపో మేనేజర్ వేదావతి ఆధ్వర్యంలో డిపో కండక్టర్ పిఆర్.శేఖర్ మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆధ్యాపకులతో ఆర్టీసి గమ్యం ఆప్‌ని సోమవారం డౌన్‌లోడ్ చేయించారు. ఈ గమ్యం ఆప్‌తో ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్, సూపర్ లక్జరి బస్‌లకు సంబందించిన వివరాలు ఇంటి వద్దనే తెలుసుకుని నిర్ణీత సమాయానికి బస్ స్టేషన్‌లకు వెళ్ళి సమాయానుకూలంగా ప్రయాణం చేయవచ్చని తెలిపి అధ్యాపకులతో ఆప్‌ని డౌన్‌లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ఆధ్యాపకులు మాట్లాడుతూ ఇంత మంచి ఆప్‌ని ప్రయాణీకులకు అందించిన ఆర్టీసికి కృతజ్ఞతలు తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



పట్టణ శివారులోని వెంకట్రావుపేటలో గీతా పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి, నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు కల్వకుంట్ల సంజయ్‌ని సిఎం కెసిఆర్ సోమవారం ప్రకటించారు. దీంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు, సంజయ్ అబిమానులు సంబురాలు జరిపారు. కాగా కల్వకుంట్ల సంజయ్ స్వతహా వైద్యుడుగా విధులు నిర్వహిస్తుండగా గత కొన్ని రోజుల నుండి వైద్య వృత్తిని వదిలి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమెకమై కలియ తిరుగుతు బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తున్నాడు.

# సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్‌కు కోరుట్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తన అభ్యర్ధనను మన్నించి తన కుమారుడికి కోరుట్ల ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వడం పట్ల సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన కుమారుడు సంజయ్‌ని మంచి మెజార్టీతోగెలిపిస్తామని హామీ ఇచ్చారు.

# మెట్‌పల్లి వార్త



# మండలంలో నాగుల పంచమి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో నాగుల పంచమి వేడుకల్ని ఉదయాన్నే మహిళలు స్నానాలు ఆచరించి పుట్టల్లో పాటు పోసి మొక్కుల్ని చెల్లించుకున్నారు. గ్రామం లోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం వద్ద ఉన్న పుట్టలో మహిళలు పెద్ద ఎత్తున పాలు పోసి మొక్కలు చెల్లించుకున్నారు.

# ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



18 సంవత్సరాల నిండిన ప్రతి యువతి యువకుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ స్వర్ణ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నూతన ఓటు నమోదు చేర్పులు మార్పులకు అవకాశం ఇచ్చిందని బిఎల్వోలు గ్రామాల్లో ఓటర్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రజిత శైలజలతో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు.

# ప్రజలకు చేసిన సేవలను గుర్తించే మంథని బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధూకర్

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలోని ప్రజలకు చేసిన సేవలను గుర్తించి పుట్ట మధూకర్‌ను మంథని బిఆర్ఎస్ అభ్యర్థిగా సిఎం కెసిఆర్ ప్రకటించారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. మంథని బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను ప్రకటించడం పట్ల సిఎం కెసిఆర్‌కు, మంత్రి కెటిఆర్‌కు ముత్తారం మండల ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం పుట్ట మధూకర్‌కు టికెట్ రాదని, అధిష్టానం కూడా టిక్కెట్ ఇవ్వవద్దని సొంత పార్టీ నాయకులే అసమ్మతి వర్గంగా ఏర్పడి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌పై అసత్యప్రచారం చేశారని, వారందరికీ ఇది ఒక కనువిప్పు కలిగేలా చేసిందని అన్నారు. తొలి జాబితాలోనే మంథని అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మంథని నియోజక వర్గంలో పుట్ట మధూకర్ ఎనలేని సేవలు ప్రజలకు అందుబాటులో ఉండి చేశారని, ఏ నాయకుడు చేయని విధంగా మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పరచారని అన్నారు. ఇప్పటికైనా అసమ్మతి వర్గంలోని సొంత పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగే విధంగా చేయవద్దనని హితవు పలికారు. మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం కలిసి కట్టుగా పని చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఎండి షాకీర్

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్‌కై సోమవారం హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆయన తన దరఖాస్తు ఫారాంను హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో సంబంధిత బేరర్లకు అందజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ను మరిచిన కాంగ్రెస్ నేతలు.. దుద్దిళ్ళకు తలనొప్పిగా మారిన వర్గపోరు

రామగిరి-ప్రభాతవార్త



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు మర్చిపోయారు. దివంగత మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా రామగిరి మండలంలో ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా అధమరిచి ఉండటం, ఎవరికి పట్టీపట్టనట్టుగా ఉండటం దేనికి సాంకేతం అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గాంధీ కుటుంబం అలాంటి గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి ప్రధాని పదవిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన నేతకు నివాళులర్పించ డానికి కాంగ్రెస్ నాయకులకు సమయం లేకుండా ఉందా అన్న ప్రశ్నలు తలెత్తు తున్నాయి. జయంతి వేడుకలు నిర్వహించ డానికి కూడా సమయం లేకపోవడం పట్ల చూస్తే మండల కాంగ్రెస్ లో ఎవరికి వారే ఎమునా తీరే అన్న చందంగా సాగుతుందని అర్థమవుతుంది. పార్టీలో పదవుల కోసం పాకులాడే నాయకులు సాక్షాత్తు మాజీ ప్రధాని జయంతి వేడుకలు నిర్వహించ పోవడంలో ఆంతర్యం ఏమిటో తెలియాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. రాష్ట్ర రాజకీయాలపై మంచి పట్టున్న శ్రీధర్ బాబుకు మంథని నియోజక వర్గంలో రామగిరి మండల నాయకుల వర్గ పోరు తలనొప్పిగా మారింది. నాయకులంతా పట్నానికి వెళ్లి ఫోటోలు దిగడమే తప్ప క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో విఫలం అవుతున్నారని ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దగ్గరపడ్డా కొద్ది పార్టీ గెలుపు కొరకు కృషి చేయకుండా ఎవరి ఇష్టా రీతినా వారు ప్రవర్తిస్తుండడంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికైనా మండల కాంగ్రెస్ నాయకులు ఏకతాటి పైకి వచ్చి శ్రీధర్ బాబు గెలుపుకు కృషిచేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## రైతులకు ఉత్తమ సేవలను అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రైతులకు ఉత్తమ సేవలను అందిస్తు వ్యవసాయా మార్కెట్ కమిటి అభివృద్ధికి కృషి చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలక వర్గ డైరెక్టర్గా నియ మించబడ్డ షేక్ అలి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణిని సోమ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం అలీ మాట్లాడుతూ నాఎన్నికకు సహకరించాని నాయకులకు కృతజ్ఞతలు తెలి పారు. పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నాగుల చవితి వేడుకలు సందర్భంగా శివాలయం, సాయిబాబా దేవాలయం, పలు అలయాలలో భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించి నాగదేవతకు పాలు పోసిన్నారు. సర్ప దోషం, సంతన వృద్ధికి అలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం నుండి పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు.

## దేవాలయ అభివృద్ధికి పది లక్షలు మంజూరు

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోనివెదిర గ్రామ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన నిధుల నుండివెదిర వెంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కోసం పది లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు మంజూరి కోసం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు కోసం కృషి చేశారని గ్రామ విడిసి చైర్మెన్ నాగుల రాజశేఖర్ గౌడ్ ప్రభాతవార్తతో తెలిపారు. నిధులు మంజూరుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్కు అలాగే నిధులు మంజూరు చేసిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గానికి విడిసి చైర్మెన్ నాగుల రాజశేఖర్ గౌడ్, దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మెన్ చెన్నమనేని రాజేందర్రావు, దేవాలయ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్తులు యువకులు భక్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కిన కౌన్సెలర్ భర్త

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సి పల్ పరిధిలోని స్థానిక గాంధీ నగర్ పదవ వార్డుకు చెందిన కౌన్సెలర్ అనుమల అరుణ భర్త బాబు రావు గాంధీ నగర్లోని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. గాంధీ నగర్లోని 909 సర్వే నెంబర్ ఇళ్ల స్థలాలు భూ రికార్డులో తప్పుగా పడటంతో ఇంత వరకు పట్టాలు, రిజిస్ట్రేషన్ కాకపో వడంతో ప్రజలు గృహ యాజ మానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని నిరసనగా, వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎస్ఐ వినీత పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కొంత సేపు వారించగా, చివరకు సమస్య పరిష్కారం దిశగా హామీ ఇవ్వడంతో ట్యాంక్ దిగాడు. సన్నివేశాన్ని చూడటానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.

## మంథని అభ్యర్థిగా పుట్ట మధూకర్ను ప్రకటించడం పట్ల సంబురాలు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని అసెంబ్లీ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్ట మధూకర్ పేరును సిఎంకెసిఆర్ అధికారికంగా ప్రకటన చేయడం పట్ల ముత్తారం మండల బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబురాలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద సోమవారం టపాకాయాలు కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంథని నియోజక వర్గ ప్రజల ఆశీర్వాదంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధూకర్ను అధిక మెజారిటీతో గెలిపించి, సిఎం కెసిఆర్కు బహుమతిగా అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రావుల సతీష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు అల్లం తిరుపతి, డైరెక్టర్లు పప్పు చంద్రమౌళి, బొల్లంపల్లి రమేష్, బిఆర్ఎస్ నాయకులు కన్నూరి ఓదెలు, బాల మల్లు, చల్లా సమ్మయ్య, దుబాసి శ్రీనివాస్, పాపారావు, తిరుపతి తదితరులున్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్పల్లి పట్టణంలోని మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంతో పాటు ఖాదీ, కాశీబాగ్ ఆలయాల వద్ద నాగుల పంచమి వేడుకలను మహిళ భక్తులు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల పంచమితో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో జాతరను తలపించాయి. పట్టణంలోని నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## బీజేపీ సోషల్ మీడియా మంథని అసెంబ్లీ కన్వీనర్ గా తొట్ల రాజు

రామగిరి-ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఐటిసెల్ మరియు సోషల్ మీడియా మంథని అసెంబ్లీ కన్వీనర్ గా మండలంలోని కల్వచర్ల కు చెందిన తొట్ల రాజు నియామకమయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వెంకట రమణా, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ భీమారపు సంపత్ మరియు తోటి బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు తొట్ల రాజు దన్యవాదాలు తెలిపారు.

## మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడిగా రాజమల్లు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సబ్బని రాజమల్లును నియమిం చినట్లు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే పిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి ఎల్లవేళలా కృషి చేస్తున్న సబ్బని రాజమల్లు సేవలను గుర్తించి ఉన్నత స్థానం కల్పించినట్లు విజయరమణారావు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహక రించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎంపిపి గోప గోని సారయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి మునీరు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లం దేవేందర్, పార్టీ మండల స్థాయి నాయకులకు సర్పం చ్లకు, ఎంపిటిసిలకు, మాజీ ప్రజాప్రతినిధులకు, సీనియర్ కార్యకర్తలకు సబ్బని రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్రెడ్డి ముచ్చటగా మూడవసారి ప్రకటించడం పట్ల మండల కేంద్రంలో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూనెటిక్ సంపత్ యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులతో పాటు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకువెళ్లి కారు గుర్తుకు ఓటేసి దాసరిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఎంపిటిసి కదరు మానస సతీష్, సర్పంచులు బండ రవీందర్రెడ్డి, గోనే శ్యామ్, ఆకుల చిరంజీవి, బైరం రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ కర్ణాకర్, నాయకులు దాసరి నరేందర్, సతీష్, మహేందర్, సదానందం, అజయ్, బొమ్మ శ్రీనివాస్, మహేం దర్, సారంగపాణి సాంబరావు, ఖదీర్, ఈర్ల శంకర్ తదితరులున్నారు.

# ఖని వ్యాపార కేంద్రంలో ప్రజల ఇక్కట్లు

**- పనులు చేపట్టి, నిలిపి మరో చోట ప్రారంభించడంతో పరిస్థితి**
**- చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గోదావరిఖని వ్యాపార కేంద్రాలైన లక్ష్మి నగర్, కల్యాణ్ నగర్ చౌరస్తా ఏరియాలో కొనుగోల్లకు వచ్చే ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే డ్రైనేజీ వ్యవస్థలో ఏర్పడిన సమస్యల కారణంగా ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇటీవల పూనుకున్నారు. ఈ క్రమంలో పనులను ప్రారంభించారు. అయితే కల్యాణ్ నగర్ చౌరస్తా ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణం కోసం తవ్వకాలు జరిపి అలానే వదిలేశారు. అంతేగాకుండా అక్కడ పనులు చేపట్టకుండా మరో చోట పనులు ప్రారంభించారు. దీంతో వ్యాపార కేంద్రాలైన లక్ష్మి, కల్యాణ్ నగర్ ఏరియాలకు కొనుగోళ్లకు వచ్చే ప్రజలు, వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు. లోతైన కందకాలు తవ్వడం, పనులు ప్రారంభించి, మరో చోటు పనులు చేపట్టడంతో ఇక్కడ ప్రమాదకరంగా మారింది. అంతేగాకుండా వాహనదారులు సైతం ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందే. అయితే ఇక్కడ పనులు చేపట్టడంతో డ్రైనేజీ నుంచి దుర్గంధం వెదజల్లుతు oది. ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ ఏరియా గుండా రావాలంటేనే ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. ఈ మార్గం ప్రధాన దారి కావడం, నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న క్రమంలో అనేక పాట్లు పడుతున్నారు. అయితే పనులు ప్రారంభించి, నిలిపివేసి మరో చోట ప్రారంభించడం పట్ల కొనుగోలు దారులు, వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అసలే ప్రధాన వ్యాపారం కేంద్రం కావడంతో ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలి

**- అస్సాం బిజెపి ఎమ్మెల్యే హేమంగ తకురియా**




**చందుర్తి, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని అస్సాం బిజెపి ఎమ్మెల్యే హేమంగ తకురియా అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ సంస్థాగతంగా ఎలాం ఉంది అని ఆరా తీసేందుకు చందుర్తికి వచ్చారు. బిజెపి జాతీయ అధిష్ఠానం అస్సాం నుంచి ఎమ్మెల్యే హేమంగ తకురియాను పంపి ఆరా తీసింది. మండలంలో ఆయన పర్యటించి, బిజెపి బూత్ స్థాయిలో చాలా బలంగా ఉందని, చురుకైన కార్యకర్తలు మండలంలో ఉన్నారని, మరింతగా శ్రమిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామక్రిష్ణ, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా పట్టుమని పది మంది కార్యకర్తలు కూడా సమావేశానికి హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## అక్టోబర్ 1 వరకు కొత్త ఓటు నమోదుకు దరఖాస్తు

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జగిత్యాల రాష్ట్ర ఎన్నికల అధికారిగా ఆదేశముల క్రమం తేది 01.10.2023 రోజు వరకు 18 సంవత్సరాలు పూర్తి అయినవారు కొత్తగా ఓటరు నమోదు చేసుకొనుటకు సంబంధిత బూత లెవల్ అధికారి, తహశీల్దార్, కార్యాలయం, ఓటర్ హెల్ప్ లైన్, బిఎల్వో ఆప్ ద్వారా ఫారం-6 అర్జీని సమర్పించవలసిందిగా తెలిపారు. ఫారం-7 ద్వారా చనిపోయిన వారి పేరు తొలగించుటకు వారి కుటుంబ సభ్యులు మరణ ధృవీకరణ పత్రం జతచేసి, రెండు సార్లు పేర్లు నమోదు కలిగిన వారి సంబంధిత బూత్ లెవల్ అధికారి, తహశీల్దార్, కార్యాలయం, ఓటర్ హెల్ప్ లైన్ బిఎల్వో ఆప్ అర్జీని సమర్పించవలసిందిగా తెలిపారు. ఫారం-8 అర్జీద్వారా ఈ క్రింది సవరణలు చేయుటకు ఓటరు ప్రదేశం మార్పు, పేరు నందు సరణలు, చిరునామా, తండ్రి పేరు, వయస్సు, ఇతర సవరణలు చేయుటకు అర్జీలను సమర్పించుటకు తెలిపారు. పిద్యూడి మార్కింగ్ చేసుకొనుటకు వీలు కలదు. డూప్లికేట్ ఎపిక్ కార్డుజారీ చేయుటకు వీలు కలదు. ఇట్టి సవరణ రోజు అనగా తేది 21. 08.2023 నుండి తేది 19.09.2023 వరకు కలదు కావున ఇట్టి అవకాశాన్ని ముఖ్యంగా కొత్తగా నమోదు చేసుకోవాల్సిన వారు వినియోగించుకోగలరని కోరినారు.

# సింగరేణి కార్మికులకు ఒకేసారి ఏరియర్స్ చెల్లించాలి

**- ఓసిపి 5 గేట్ మీటింగ్‌లో వాసిరెడ్డి సీతారామయ్య**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు కూడా కోల్ ఇండియా మాదిరిగా పదకొండవ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకేసారి చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు 23 నెలల వేజ్‌బోర్డు ఏరియర్స్ రావాల్సి ఉందని, వీటిని కోల్ ఇండియా మాదిరిగా ఆగస్టు వేతనాలతో కలిపి సెప్టెంబర్‌లో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, కార్మికులకు సెప్టెంబర్‌లో ఏరియర్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఈ నెల 25 నుంచి 27 వరకు గోదావరిఖనిలో జరుగుతున్న యూనియన్ కేంద్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్మికులను కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, మాదన మహేష్, ఎస్.వెంకట్ రెడ్డి, జి.ప్రభుదాస్, చీకటి అంజయ్య, చెప్యాల భాస్కర్, బుర్ర భాస్కర్ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన గురుకుల విద్యార్థినిలు



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మీడియ్ డిస్టెన్స్, లాంగ్ డిస్టెన్స్ పరుగు పందాలు హైదరాబాద్‌లోని గోల్కొండ ఆర్టిలరీ ఆర్మీ సెంటర్‌లో ఆదివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా జరిగిన వివిధ పరుగు పందాల్లో జగిత్యాల జిల్లా నుంచి 9 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జిల్లా తరపున జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న మామిడాల సాత్వికాంజలి 18 సంవత్సరాల విభాగంలో పాల్గొని 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమంగా నిలిచి, బంగారు పథకాన్ని సాధించింది. ఇదే కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న మంద రచన 20 సంవత్సరాల లోపు మహిళల విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పథకాన్ని సాధించనట్లు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి తెలిపారు. వీరి ప్రతిభను తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోలి శ్రీలత, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు అభినందించారు.

# వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన

**- భవిష్యత్తులో జిల్లా ప్రధాన ఆసుపత్రి - యుద్ధ ప్రతిపాదికన పనులు - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రత్యేక చొరువతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరావు రాష్ట్ర పురపాలక ఐటిశాఖమంత్రి కెటి రామరావు ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావులు నిధులు కేటాయించడంతో సోమవారం ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు చొప్పదండి శివారులో గల బిసి కాలనీ సమీపంలో సర్వేనెం. 341లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థలో ఉండడంతో ఆ స్థలాన్ని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కళాశాలలో ఉన్న జూనియర్ కళాశాల ఈ భవనం శిథిలావస్థలో ఉండడంతో డిగ్రీ కళాశాల కోసం నిర్మించిన భవనంలో జూనియర్ కళాశాల విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ బిల్డింగ్ పూర్తి శిథిలావస్థలో ఉంది. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని మండల తహసీల్దార్ జక్కని నరేందర్‌కు సూచించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి నిర్మాణం చేపడుతామని అన్నారు. భవిష్యత్తులో ఇప్పుడు నిర్మించే వంద పడకల ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రిగా మార్పు చెందుతుందని తెలిపారు. వీటితోపాటు మరోరెండు బస్తీ దవఖానాలకు సొంత బిల్డింగ్ నిర్మాణాలను చెపడుతామని అన్నారు. ఇందులో భాగంగా గాంధీనగర్‌లో ఒక బస్తీ దవాఖాన, పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి మరో బస్తీ దవాఖాన నిర్మిస్తామని తెలిపారు. వీటికి సంబందించిన పనులను యుద్ధ ప్రాతిపాదికన చెపట్టాలని మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ మండల తహసీల్దార్ జక్కని నరేందర్‌లకు సూచించారు. ఈ ఆసుపత్రి నిర్మాణంఅయితే అన్ని వైద్యాలు ఇక్కడనే కొనసాగుతాయని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి కెటి రామరావుకు, హరీష్‌రావుకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షులు వడ్లూరి గంగరాజు, మండల తహసీల్దార్ జక్కని నరేందర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, టిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, మావురం మహేష్, గాండ్ల లక్ష్మణ్, ఉస్కమల్ల మధు, కరబూజ తిరుపతి, స్వామిరెడ్డి, నరేష్ రావణ్, మహేశుని మల్లేశం, బందారపు అజయ్‌కుమార్ గౌడ్, పెద్దెల్లి అనిల్, దండెక్రిష్ణ పలువురు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులపంచమి వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నాగులపంచమి వేడుకలు సోమవారం గంభీరావుపేట మడలంలో ఘనంగా జరిగాయి. నాగులపంచమి పర్వదినం పురస్కరించుకుని మండల కేంద్రంతో పాలు మండలంలోని పలు గ్రామాలలోని మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో నాగుల పుట్టల వద్దకు తరలివెళ్లి పుట్టలలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు నాగులపంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



# తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు





- కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 13కు 13 గెలిచుకుని క్లీన్ స్వీప్ చేస్తాం
- మాపై కేసీఆర్ ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాం
- మళ్లీ గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాం
- వేరే పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు కేసీఆర్‌నే మరోసారి ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్‌లతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే సీఎం కేసీఆర్ అతంటి ధైర్య వంతుడిని చూడలేదని, ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటిఒంచారని చెప్పారు. నమ్మకంతో టికెట్ అందించిన సీఎం కేసీఆర్‌కు జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాములు తెలియజేశారు. పార్టీ ప్రతిష్టను పెంచే విదంగా మా గెలుపుతోపాటు ఇతర నియోజకవర్గ అభ్యర్థుఉల గెలిచేలా కృషి చేస్తామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని 13కు 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు టికెట్ ఆశించారని, టికెట్ రానివారందరినీ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఏకతాటిపైకి తీసుకువస్తామని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతోనే ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయనున్నారని తెలిపారు. మంథని, హుజురాబాద్‌లలో విస్తృత ప్రచారంతో భారీ మోజారిటీతో గెలుస్తామని చెప్పారు. 50 ఏళ్ల దరిద్రాన్ని చవిచూశామని, గడిచిన 10 సంవత్సరాలుగా కేసీఆర్ పాలనలో ఆనందాన్ని చూస్తున్నామని చెప్పారు. మరోసారి సీఎం కేసీఆర్‌గా నిలిపేందుకు మరోసారి గెలిపించాలని కోరారు. భయం, భక్తి, క్రమశిక్షణ, రెట్టింపు ఉత్సాహంతోపాటు ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇంకనూ అభ్యర్థులను ప్రకటించే పరిస్థితి లేదని చెప్పారు. ఈ సమావేశంలో మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ నిర్వహణ

- జగిత్యాల జిల్లా కల్టెర్ షేక్ యాస్మిన్ బాష
- మొత్తం 71 దుకాణాలకు 2,636 ధరఖాస్తులు స్వీకరణ
- జగిత్యాల పట్టణంలో గెజిట్ నెంబర్ 26 ఓపెన్ క్యాటగిరీలో
- జాబితాపూర్ మద్యం దుకాణానికి అత్యధికంగా 80 ధరఖాస్తులు
- రెండో వరుసలో గొల్లపల్లి మద్యం దుకాణానికి 70 ధరఖాస్తులు
- నూతన మద్యం పాలసీకి నిర్వహించిన మద్యం టెండర్లకు అనూహ్యమైన స్పందన






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాలకు నిర్వహించిన లాటరీలో పారదర్శకంగా 71 దుకాణాలు కేటాయింపు కొనసాగిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు.71 కొత్త దుకాణాలను 2,636 ధరఖాస్తులు రాగా,సోమవారం నూతన మద్యం పాలసీ-2023 సంవత్సరంకి సంబంధించి జగిత్యాల జిల్లా విరూపాక్షి గార్డెన్స్‌లో లాటరీ పద్ధతిలో జరుగుతున్న మద్యం షాపులు కేటాయింపు కార్యక్రమం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సమన్వయంతో ముందుగా జగిత్యాల పట్టణ పరిధిలో 01-33 మద్యం దుకాణాలకు లాటరీలు నిర్వహించారు.అనంతరం 33 నుండి 46 ధర్మపురి సంబంధించి,47 నుండి 71 వరకు మెట్‌పల్లికి సంబంధించి మద్యం దుకాణాల లాటరీ ప్రశాంతంగా జరుగుతుంది.ధరఖాస్తుల సమక్షంలో దుకాణాల సీరియల్ నంబర్ ఆధారంగా టోకెన్లను డబ్బాలో వేసి జిల్లా కలెక్టర్ టెండర్ కోడ్ చేసిన ధరఖాస్తుదారుల ఆధ్వర్యంలో స్వయంగా వారికి వివరిస్తూ లాటరీ తీసి గెలుపొందిన వారి వివరాలు ప్రకటించడం జరిగింది.ఎక్సైజ్ మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ఎక్సైజ్ పాలసీని అనుసరించి జీవో ఎంఎస్ నెంబర్ 86 ప్రకారం రెవిన్యూ ఎక్సైజ్ శాఖ 01/08/2023కి సంబంధించి ఆగస్టు 04 నుండి 18 వరకు ధరఖాస్తు స్వీకరించుకోవడం జరిగిందని పాత మద్యం షాపులు 30.11.2023 వరకు కొనసాగుతాయని కొత్త షాపులు 01.12.2023 నుండి అమలులోకి వస్తాయని చెప్పారు.71 మద్య దుకాణాలకు లాటరీ ప్రక్రియను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడం జరిగిందని,14 మద్యం దుకాణాలు గౌడ సామాజిక వర్గానికి 08 ఎస్సీ సామాజిక వర్గానికి మిగతా 49 మద్య దుకాణాలు ఓపెన్ క్యాటగిరీలో లాటరీ ద్వారా కేటాయించబడుతున్నాయని చెప్పారు.2,636 ధరఖాస్తులు గాను 52 కోట్ల 72 లక్షలు ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగిందని అన్నారు.డ్రా ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్,అగ్నిమాపక ,వైద్య ఆరోగ్యశాఖ ఎంతగానో తోడ్పాటు అందించారని అన్నారు.లాటరీలో గెలుపొందిన కొత్త షాపులు వారికి డిసెంబర్ 1 నుంచి కొత్త మద్యం దుకాణాలు తెలుసుకుంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ మద్యం దుకాణాలను ధరఖాస్తు సమర్పించిన అధిక సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రసమయిని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిస్తాం

- మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ - ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి ఎంపికపట్ల సంబరాలు

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 21 :** రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ అన్నారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ వద్ద మండల బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజాసేవే ధ్యేయంగా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిలిచారన్నారు. బిఆర్ఎస్ పాలనలో పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. మానకొండూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎదురులేని శక్తిగా నిలిచిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ వరుసగా మూడవసారి(హ్యాట్రిక్)గా అధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందిస్తామన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రసమయి గెలుపుకోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గంలోని ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులకు ఓటమి భయంతో ఒంట్లో వణుకుడు పుట్టిందన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మరోసారి నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రోడ్డ పృథ్వీరాజ్, గోపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి మురళి, శ్యాంసోన్, మధు, శాతరాజు యాదగిరి, పార్నంది కిషన్, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగుల

- మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి గంగుల కమలాకర్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గంగులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ నియోజకర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగుల కమలాకర్‌ను ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు నగరంలోని మీసేవ కార్యాలయంలో నాలుగోసారి టికెట్ అందుకున్న సందర్భంగా పలువురు పార్టీ శ్రేణులు గంగుల కమలాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా టైగర్ గంగుల కమలాకర్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మేయర్ సునీల్‌రావు పుష్పగుచ్ఛం అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గంగులను కలిశారు.

# సంఘం ఎన్నికలు నిర్వహించి జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాలి

- నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం
- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** గొర్రెలు, మేకల పెంపకదార్ల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ మాట్లాడుతూ.. వెంటనే ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాకార సంఘం అధికారి మనోజ్‌కుమార్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన ఎన్నికలు నిర్వహిస్తామని తెలియజేశారని తెలిపారు. ఇప్పటికైనా ఎన్నికలు జరగవలసిన సంఘాలకు అవగాహన కల్పించి, ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల ఎల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పిల్లి రవి, జిల్లా నాయకులు భూస ఐలయ్య, దాడి ఆంజనేయులు, ఔరగాని శ్రీహరి, తమ్మనవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డినే హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అని " వార్త " ఆనాడే చెప్పింది

**- వార్త చెప్పిందే నేడు నిజమైంది - నేడు హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకటనతో ఉత్కంఠకు తెరపడింది**

**- జమ్మికుంటలో అంబరాన్నంటిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి నే అని " వార్త పత్రిక ' ' ఆనాడే చెప్పింది. సోమవారం సిఎం కేసీఆర్ తెలంగాణలో 119 మంది అభ్యర్థులకు గాను 115 మంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో మొదటి జాబితా ప్రకటించారు. మొదటి జాబితాలో హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పేరును ప్రకటించి ఆనాడు వార్తాపత్రిక చెప్పిన మాటను నిజం చేశారు. ఎన్ని రోజులుగా విభిన్న వ్యక్తుల ప్రకటనలతో కౌశిక్ రెడ్డి అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొంత అయోమయానికి గురైన విషయం తెలిసిందే. ఎట్టకేలకు సోమవారం ప్రకటించిన మొదటి జాబితాలో సిఎం కేసీఆర్ కౌశిక్ రెడ్డి పేరు ఖరారు చేసి ప్రకటించడంతో ఎన్నో రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు నేటితో తెరపడింది. గత ఏడు నెలల క్రితం డిసెంబర్ 31న తారీఖున జమ్మికుంట ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి అని పరోక్షంగా ప్రకటన చేశారు. ఆనాడే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అని అందరికి తేటతెల్లమైంది. కొన్ని రాజకీయ పరిణామాల వల్ల కొందరు వ్యక్తులు కొంత అయోమయానికి గురి చేశారు. అయినా ముక్కవోని ధైర్యంతో కౌశిక్ రెడ్డి అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ తూచా తప్పకుండా నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండి వారి కష్టాసుఖాల్లో పాలుపంచుకుని సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందజేసి వారి ఆదర అభిమానాలను సూరగోని ప్రజలకు చేరువయ్యారు. వారి గుండెల్లో అభిమానం నింపారు. అధిష్టానం ఇచ్చిన మాటకు కట్టుబడి కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అవధుల్లేని అభిమానంతో బాణ సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఆపాలని ఎంతో మంది ఎన్నో కుట్రలు పన్నిన ఎన్నో అవరోధాలు సృష్టించిన అన్నింటిని పటాపంచలు చేశారు. అధిష్టానం సైతం హుజురాబాద్ అభ్యర్థిగా కౌశిక్ రెడ్డి సమర్థుడని దీటైన అభ్యర్థి అని వారు అనేక సందర్భాలలో అన్నారు. కౌశిక్ రెడ్డిని సైతం అధైర్య పడవద్దని ప్రజల్లో ఉండు ప్రజా సమస్యలు పరిష్కరించు గ్రామాల్లోనే నిద్రపోతూ ప్రజల అభిమానాన్ని పొంది అనేక సందర్భాల్లో ఆయనకు అభయమిచ్చి ప్రోత్సహించారు. ఎట్టి పరిస్థితుల్లో హుజురాబాద్ ను టిఆర్ఎస్ పార్టీ ఖాతాలో వేయాలని వారు పట్టుదలతో ఉన్నారు. కౌశిక్ రెడ్డి సైతం హుజురాబాద్ టికెట్ నాదే గెలుపు నాదే అని అనేక సందర్భాల్లో ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ బాద్ షా కౌశిక్ రెడ్డి అని నేటితో స్పష్టమైంది. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హుజురాబాద్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కౌశిక్ రెడ్డి నియామకం పట్ల వ్యక్తం చేశారు. అంబరాన్ని అంటిన సంబరాలు జరుపుకున్నారు.



# హుజూరాబాద్ వార్త



## మ్యాడంపల్లి లో ఘనంగా నాగపంచమి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మ్యాడంపల్లిలో వెలసిన వరప్రసాద శివ నాగదేవత ఆలయం వద్ద సోమవారం రోజు నాగ పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు తరలి వచ్చి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు ఎదులాపురం భూపతి, సర్పంచ్ గంగ మహేశ్వరి, ఎంపిటిసి రాజు, అనిత పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో శ్రావణమాసం సోమవారం సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో సోమవారం భక్త జనులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్య లో పాల్గొని నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో గల నాగ దేవత పుట్టలో పాలు పోసేందుకు మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం పుట్టలో పాలు పోసి నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపిపి గంగం స్వరూపరాణి, సర్పంచ్ తర్రె ప్రభలత, ప్రజా ప్రతినిధులు, మహిళలు, మండల కేంద్రం లోని గండి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గల పుట్టలో పాలు పోసి నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

## బాధిత కుటుంభాలకు పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఐత్‌పల్లి గ్రామానికి చెందిన కనుకం రాము, బెజ్జంకి జయశ్రీలు అనారోగ్య సమస్యలతో మరణించగా వారి కుటుంబ సభ్యులరు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం సోమవారం పరామర్శించి వారి కుటుంభాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజం, మండల అధికార ప్రతినిధి జేరిపోతుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, నాయకులు సంజీవ్ రెడ్డి, జానీ పాష, మోదుంపల్లి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ టికెట్ ఖరారుపై రుద్రంగిలో సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, ప్రభాత వార్త:



కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో వేములవాడ నియోజకవర్గం నుండి చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు టికెట్ ఖరారు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కేసిరెడ్డి నర్సరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చల్మెడ లక్ష్మినరసింహ రావు ప్రజా సేవలను గుర్తించి వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో చల్మెడ లక్ష్మి నరసింహ రావును భారీ మెజార్టీలో గెలిపించుకుంటామని తెలిపారు. టికెట్ కేటాయించడం పట్ల సిఎం కేసీఆర్‌కు, మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాడిశెట్టి ఆనందం, నరేషానాయక్, బండారి నర్సయ్యా, ఉప్పులూటి గణేష్, వెంగల కొమురయ్యా, దాసరి గంగారాజం, మోతే నర్సయ్యా, సావనసెల్లి నారాయణ, అల్లూరి లచ్చిరెడ్డి, మంచె రమేష్, లింగంపల్లి నర్సయ్యా, తీగల శ్యామ్ రావు, పాల నర్సయ్యా, మారంపల్లి రాజ్ కుమార్, గొల్లెం కుమార్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో బిఆర్ఎస్ నేతల సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రం వాస్తవ్యుడు ప్రభుత్వ విప్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డికి సిఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో సోమవారం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీణవంక సర్పంచ్ నీల కుమార్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు అంత కష్టపడి కౌశిక్ రెడ్డిని గెలిపించుకుని సిఎంకి కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. సర్పంచులు సుజాత కిషన్ రెడ్డి, లక్ష్మి మహేందర్ రెడ్డి, మోరే సారయ్యా, రమేష్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు తాళ్ళపల్లి శ్రీనివాస్, తిప్పని ప్రశాంత్, యువ నాయకులు చరణ్, కొండాల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది సర్వే

మల్యాల, ప్రభాత వార్త:



కుష్టు వ్యాధీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్యాల మండ లంలో స్టేట్ కో ఆర్డినేటర్ సంపత్ కుమార్ మండలం లోని ముత్యం పేట గ్రామాన్ని సందర్శిం చారు. ఈ సంద ర్భంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో చేపట్టిన సర్వే నివేదికలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.... సిబ్బంది కుష్టు వ్యాధీ నివారణకు సంబంధించిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఒక్క కేసు కూడా తప్పిపోకుండా ప్రాథమిక దశలోనే కుష్టు వ్యాధీ గ్రస్థులను గుర్తించి అంగవైకల్యం కలగకుండా నివారించేందుకు తోడ్పాడాలని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్థుల లక్షణాలు కలిగిన వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, మల్యాల వైద్యాధికారి మౌనిక, డిపిఎంఓ దేవ్ సింగ్, పిహెచ్ఎన్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

మల్యాల, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ శాసన సభ స్థానాలకు కేటాయించిన అభ్యర్థుల జాబితాలో చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కి రెండవ సారి టికెట్ కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మల్యాల మండల బిఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగడి బజార్ వద్ద నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, పోచారం సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, రైతు బంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు శివ కుమార్, మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, తాటిపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు బెజ్జంకి చిన్న దుర్గయ్య, నాయకులు మంద నాంపల్లి గౌడ్, బాలే సంజీవ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు నిదర్శనంగానే రామగుండం అభ్యర్థిగా ఎమ్మెల్యే కోరుకంటి ప్రకటన

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను బిఆర్ఎస్ రామగుండం అభ్యర్థిగా ప్రకటించడం ఆయన చేసిన ప్రజా సేవకు నిదర్శనమని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు అన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను బిఆర్ఎస్ రామగుండం అభ్యర్థిగా సిఎం కెసిఆర్ ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద సోమవారం సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా రామగుండం కో ఆప్షన్ మెంబర్ తస్నీం భాను ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు మిఠాయిలు పంచారు. బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద టపాసులు కాల్చారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, ఇంజపురి పులేందర్, సాగంటి శంకర్, కన్నూరి సతీష్ కుమార్, బాలరాజ్‌కుమార్, అడ్డాల స్వరూ రామస్వామి, జనగామ కవిత సరోజిని, కల్వచర్ల క్రిష్ణవేణి, కో ఆప్షన్ మెంబర చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, తోడేటి శంకర్ గౌడ్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్, కన్నాలలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు టపాకాయాలు కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇంజపురి నవీన్ ఆధ్వర్యంలో బసంతనగర్ హైవేపైన రామగుండం శాసన సభకు జరుగనున్న ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్ అధిష్టానం కోరుకంటి చందర్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో సంబురాలు మిన్నంటాయి. రాజీవ్ రహదారిపైన జరిగిన ఈ సంబురాలకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల నుంచి సర్పంచ్‌లు, క్రియాశీలక కార్యకర్తలు హాజరయ్యారు. కోరుకంటి చందర్ అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ప్రకటించడం పట్ల వారు కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో చందర్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కోల లత, దుర్గం జగన్, కట్టెకోల వేణుగోపాల రావు, గోండ్ర చందర్, చింతకింది నర్సమ్మ, కొప్పు పుష్పలత, రాజేశం, రావుల శారద, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, పుట్నూర్ ఉప సర్పంచ్ గొల్లపల్లి విష్ణు, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మాదాసు అరవింద్, గద్వాల నరేష్, ఎండి.సర్వర్, గుళ్ల శ్యాం, దేవీ లక్ష్మి నర్సయ్యతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### పుట్ట మధు అభ్యర్థిత్వంతో కన్నాలలో సంబురాలు

మంథని నియోజక వర్గానికి పుట్ట మధు అభ్యర్థిత్వం ఖరారు కావడంతో కన్నాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మల్కా రామస్వామి, పీట్ల గోపాల్ ఆధ్వర్యంలో టోల్ గేట్ వద్ద పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మల్కా రామస్వామి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి పుట్ట మధు అభ్యర్థిత్వానికి మరోసారి కెసిఆర్ ప్రకటించడం పట్ల మంథని నియోజక వర్గంలో మంచి రోజులు రానున్నాయని వారు పేర్కొన్నారు. శాసన సభ్యుడు శ్రీధర్‌బాబు కొంత మందిని రెచ్చగొట్టి పుట్ట మధుకు అభ్యర్థిత్వం రాకుండా కుటిల ప్రయత్నాలు చేసినప్పటికీ కెసిఆర్ పుట్ట మధు పేరును మరోసారి ప్రకటించడంతో బిఆర్ఎస్‌కు మంథని నియోజక వర్గంలో మరి రోజులు వస్తాయని అన్నారు. పుట్ట మధూకర్‌ను అధిక మెజారిటీతో గెలిపించి, శ్రీధర్‌భాబు కుయుక్తులకు అడ్డుకట్ట వేస్తామని మల్కా రామస్వామి అన్నారు. ఇదే సమావేశంలో ప్రసంగించిన పీట్ల గోపాల్ మాట్లాడుతూ పుట్ట మధుకు టికెట్ ఖరారు కావడం బడుగు, బలహీన వర్గాలకు సంతోషాన్ని ఇస్తుందని, ఆయన గెలుపు రానున్న ఎన్నికల్లో నల్లేరుపై నడకని పీట్ల గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు అతిఖ్, కుడికాల సురేష్ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఒక వైపు గృహలక్ష్మి అంటూనే స్థలాల క్రమబద్ధీకరణ చేయడమేమిటి

**- మండల సీనియర్ నాయకులు సూర సమ్మయ్య**

పాలకుర్తి, ప్రభాతవార్త.

సొంత స్థలాలు ఉన్న వారికి గృహలక్ష్మి అంటూనే మరోవైపు కెసిఆర్ ప్రభుత్వం స్థలాలు క్రమబద్ధీకరించుకోవాలని నోటీసులు పంపించి, ప్రజలను వేధించడం ఏమిటనీ జిడి నగర్ సర్పంచ్, కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర సమ్మయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ వ్యవహార శైలి మోచేతిలో బెల్లం పెట్టినట్లు ఉందని ఎద్దేశ చేశారు. పేద వారు, సొంత స్థలాలు ఉన్న వారు గృహలక్ష్మికి అర్హులని ప్రకటిస్తూనే వారి స్థలాలను లాక్కోవడం, క్రమబద్ధీకరణ పేరుతో లక్షలాది రూపాయలు కట్టాలంటూ నోటీసులు ఇవ్వడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. ఇది కెసిఆర్ ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా అని సూర సమ్మయ్య ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ వ్యవహారం ఉన్నప్పటికీ మండలంలో పేద ప్రజల పక్షాన శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఈ వ్యవహారం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ విషయంలో కలుగజేసుకోవాలని సూర సమ్మయ్య విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్‌కు కూడా ఈ వ్యవహారాన్ని పునరాలోచన చేసి, సమస్య పరిష్కారం విషయంలో చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. వారం రోజుల్లో మండలంలో ఉండేటువంటి పేదలకు ఈ విషయం న్యాయం జరగకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన నిరసన దీక్ష చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తలారీ శంకర్, కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, బామ్లా నాయక్ తండా మాజీ ఉప సర్పంచ్ బదావత్ జ్యోతి శంకర్‌తోపాటు గండికోట వెంకటేష్, సంపంగి సంతోష్, బూతగడ్డల రమేష్, మల్లేష్ తదితరులున్నారు.



# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన ముద్దాల ప్రవీణ్ సెంట్రల్ ఆర్మూడ్ ఫోర్స్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించగా, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సోమవారం ఆ యువకుడిని సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి చదివి సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉద్యోగం సాధించిన యువకుడిని అభినందించారు. యువత కూడా ప్రతీ ఒక్కరూ కష్టపడి చదివి ఇలాంటి ఉద్యోగాలు మరెన్నో సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ బాధ్యులు ధర్మపురి శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ నాగం శ్రీనివస్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆవారీ మనోహర్, సీనియర్ నాయకులు బైరినేని అంజన్ రావు, ఆవారి రమేష్, ఎల్లా దశరథం, మారుపాక పర్శ రాములు, కోరుట్ల చంద్రయ్య, మారుపాక లక్ష్మణ్, ముద్దాల్ల రాజమల్లయ్య, మీరుపాల కుంటయ్య, ముద్దాల పర్శ రాములు, మ్యాకల ప్రవీణ్, హరీష్, రాజు, మోత్కుపల్లి వేణు, కట్ల రాకేష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## సింగరేణి ఆర్జీ 2 జిఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎల్‌వి.సూర్యనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 2 జిఎంగా ఎల్‌వి.సూర్య నారాయణ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ జిఎంగా విధులు నిర్వహించిన ఎ.మనోహర్ బదిలీపై వెళ్లడంతో జిఎం (సిఎం) కార్పొరేట్‌గా విధులు నిర్వహించిన ఆయన ఇక్కడి బదిలీపై వచ్చారు. ఈ మేరకు జిఎం ఛాంబర్‌లో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏరియాలోని అధికారులు, సిఎంఓఎఐ ప్రతినిధులు జిఎం ఎల్‌వి.సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వికెపి ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, పర్యావరణ అధికారి రాజారెడ్డి, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, మెనేజర్ ఎంవిటిసి శ్రీరంగారెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెనేజర్ డి.రమేష్, సర్వే అధికారి నర్సింగ రావు, నిమ్ ఇన్‌ఛార్జి ఎస్‌డిఎం హుస్సేన్, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్టాపన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం ఆవరణలో సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. యాజ్ఞికులు కొండపాక శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్తారం హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ సరోజ దంపతుల సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ప్రతిష్టాపన మహోత్సవం చేపట్టారు. కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాల మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ మూడవ కేంద్రంలో చిన్నారులకు సోమవారం అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య,ఆర్‌బిఎస్‌కే వైద్య అధికారి ప్రభాకర్ చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు అనిత, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.

# చొప్పదండి బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**- టిఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సహం**

**- రెండవసారి టికెట్ దక్కడంతో హర్షం**

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు బిఆర్ఎస్అదినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు ప్రకటించడంతో చొప్పదండి నియోజకవర్గంలో టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించడంతోనియోజక వర్గంలోని చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాలలో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలలో మునిగితెలారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొప్పదండి నియోజకవర్గానికి చెందినవాడు కావడం నిత్యం నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఏ చిన్న సమస్య ఐన పరిష్కారించడంలో ఆయన ముందు ఉంటాడు. ఈ నేపథ్యంలో అదిష్టానం ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం క్షేత్ర స్థాయిలో గడప గడపకు చేరేందుకు ఒక నిర్దిష్టమైన వ్యవస్తను ఆయన ఏర్పాటు చేసుకుని ఆ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ఆయన చేసిన కృషి అభినందనియం.



నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో అభివృద్ధి నిధులు కేటాయించి అభివృద్ధి సారధిగా నిలిచారు. చొప్పదండి మున్సిపల్ కేంద్రానికి వంద పడకల ప్రధాన ఆసుపత్రిని తీసుకు రావడంలో ఆయన చొరువ ప్రత్యేక అభినంద నియమని చెప్పక తప్పదు. పట్టణాభివృద్ధికి ఇప్పటివరకు 120 కోట్ల వరకు నిదులను మంజూరు చేశారు. ఆయన తల్లిదండ్రులను కొల్పోయి నిస్సహయ స్థితిలో ఉన్న కొన్ని కుటుంబాలను చేరదీసి, ఆ కుటుంబాలకు నేనున్నాననే ధైర్యాన్ని, స్థైర్యాన్ని మనోధైర్యాన్ని కల్పించి ఎన్నో కుటుంబాలకు ఒప్పంద ఉద్యోగాలు, బ్రతుకుదెరువు చూపారు. విద్యారంగంలో ప్రావీణ్యత కలిగిన అనిముత్యాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ కుటుంబాలకు నెనున్న నంటూ వెన్నంటి ప్రోత్సహించి వారి విద్యాభివృద్ధికి పూలబాటలు వేశారు. విద్యారంగం నుంచి సుంకె రవిశంకర్‌కు నియోజక వర్గ స్థితి గతులు పూర్తిగా తెలుసు. అన్నదాతలు ఎదుర్కొ ంటున్న ఇబ్బందులను ఆయన ఎన్నోసార్లు పరిష్కారించారు. నీటివిడుదల చేయని సమయాలలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉన్నతా ధికారులతో నేరుగా మాట్లాడి రైతుల పంటపొలాలు ఎండిపోకుండా నీరు అందించే ఏర్పాట్లు చేసి రైతుల పక్షపాతిగా పేరుపొందారు. ఈ నేపథ్యంలో రవిశంకర్‌కు టికెట్టు కేటాయించడంతోగతంలో అలకపాన్పు వహించిన పలువురు ప్రజా ప్రతినిధుల సైతం సంబరాలలో మునిగితెలారు.

# చొప్పదండి వార్త



## బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షునిగా గజ్జెల లక్ష్మణ్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షులుగా గజ్జెల లక్ష్మణ్ నియా మకం అయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియామకం ఉత్తర్వులను అంద జేశారు. గత కొద్దికాలంగా పార్టీలో క్రీయశీలకంగా గజ్జెల ల క్ష్మణ్ ఉండడంతో ఆయనను ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షులుగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కడారి వెంకటేష్, సుంకె సంపత్, కడారి సంపత్, తదితరులు పాల్గోన్నారు.

## సుంకె టికెట్టు ఖరారుతో టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు రానున్న అసెంబ్లి ఎన్నికలలో చొప్పదండి శాసన సభ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మళ్లీ టికెట్ ఖరారు కావడంతో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలను జరుపుకున్నారు. ఈ మేరకు ప్రగతి భవన్‌లో చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థిగా రవిశంకర్‌ను ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ, ప్రజా ప్రతినిదుల ఆద్వర్యంలో టపాసులను పెల్చి కుంకుమలు వెదజల్లుకుని సంబరాలను చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, టిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం కన్వీనర్ మాడూరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి, పురపాలక సంఘం పాలక వర్గ సభ్యులు నాయకులు బందారపు అజయ్‌కుమార్, బీసవేణి రాజశేఖర్ గౌడ్, దండెక్రిష్ణ, ఉస్కెమల్ల మదు, నరేష్, కర్ర సందీప్, మహేశుని మల్లేశం, మావురం మహేష్, గుర్రం నందిరెడ్డి, వెల్మ నాగిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, జాడీ చంద్రయ్య, చీకట్ల లచ్చయ్య, పలువురు టిఆర్ఎస్ నాయకులు యువత నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## చలో హైద్రాబాద్ పద్మశాలి శంఖరావంకు తరలిరండి

చొప్పదండి ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లో నిర్వహించే పద్మశాలి శంఖరావంకు పద్మశాలి సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో తరలిరావాలని పద్మశాలి సంఘం జిల్లా అద్యక్షులు మెతుకు సత్యం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్నం మునీందర్, మండలశాఖ అద్యక్షులు మచ్చ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి రమణయ్య, మండల గౌరవ అద్యక్షులు గ్యాజంగి రాములు, పట్టణ అధ్యక్షులు దండె రాజయ్య, మండల ఉపాధ్యాక్షులు సిరిపురం మల్లేశం, మండల కార్యదర్శి గ్యాజంగి మల్లేశం, దండెక్రిష్ణ, మహేశునిమల్లేశం, మాజీ సర్పంచ్ మోర భద్రేశం, కొక్కుల రాంమోహన్, పెంటి భూమయ్య, తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ

**- నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు తక్షణమే రెండు లక్షల రుణమాఫీ లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ మేడిపల్లిసత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలో పాల్గోని పార్టీ శ్రేణులతో గడప గడపకు తిరిగారు. రానున్న అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కెసిఆర్ రైతు రుణమాఫీ చేయడంలోపూర్తిగా విఫలమయ్యారని ఎన్నికలు ఉన్నాయని లక్షలోపు రుణమాఫీ చేసిన అది రైతులకు అందలేదని అన్నారు. కాంగ్రెస్ అదికారంలోకి వస్తే రెండు లక్షల రైతు రుణమాఫీతోపాటు ఐదువందల రూపాయలకే సిలెండర్, ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర అమలు చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు.



ఈ కార్యక్రమంలోజిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ పురం రాజేశం, గ్రామశాఖ అద్యక్షులు మారం శ్రీనివాస్‌యాదవ్, ఎస్‌సి సెల్‌మండల అద్యక్షులు చిలుక సంజీవ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, నాయకులు శంకరయ్య, కడారి శంకర్, మావురం రాములు, పెద్ది రాజేందర్, పెద్దిశ్రీనివాస్, నిజానపురం చందు, మునిగాల రాజేందర్, సంబోజి సునిల్, కునమల్ల రాజశేఖర్, గోల్లె సంపత్, జాడి రాజు, ప్రేమ్ తదితరులు పాల్గోన్నారు.

## కులసంఘాల బలోపేతమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

రామడుగు ప్రభాతవార్త:



కుల సంఘాల బలోపేతమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని దత్తోజిపేట గ్రామంలో నిర్మించనున్న రెడ్డి సంఘం కమ్యూనీటి హాల్, మహిళా సంఘం , రజక, ముదిరాజ్, స్కిల్‌డెవలప్‌మెంట్ రెడ్డిసంఘాలకు, నాలుగు లక్షల రూపాయల ప్రోసిడింగ్ పత్రాలను సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ బండ అజయ్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అద్యక్షులు గంట్ల మహేందర్‌రెడ్డి, రజక సంఘంఅద్యక్షులు ఆడవెల్లి రమేష్, ముదిరాజ్ సంఘం అద్యక్షులు రేగుల లచ్చయ్య, జమున, వార్డు సభ్యులు గోపాల్‌రెడ్డి, చంద్రయ్య, సంపత్‌రెడ్డి, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# కెసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కావాలని దేవాలయంలో పూజలు

రామడుగు ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కెసిఆర్ రాబోయే ఎన్నికల్లో సంచలన విజయం సాధించి మూడవసారి ముఖ్యమంత్రిగా బాద్యతలు చెపట్టాలని కరీంనగర్ కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో ఆవుదరిపల్లెలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటి సభ్యులతో కలిసి మాట్లాడారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం వివిద సంక్షేమ పథకాలతో దేవంలోనే ఆగ్ర రాష్ట్రంగా నిలిపిన కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాద్యతలుచెపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల కొరకు తనవంతుగా 10000 రూపాయల విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి చైర్మెన్ అమిరిశెట్టి సుధాకర్, కమిటి సభ్యులు పుదారి సంపత్, ఆవుదారి హన్మండ్లు, రాధరపు మల్లేశం, మామిడి రాజశేఖర్, ఆవుదారి బాలయ్య, ఎడ్ల శ్రీనివాస్, జక్కుల నరేష్, జక్కుల సాగర్, జంగిలి శ్రీకాంత్, విద్యాసాగర్, ఆవుదారి రాజు, చింతల బానుప్రకాష్, తదితరులు పాల్గోన్నారు.



# విద్యర్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషిచేయాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషిచేయాలని ఇంచార్జి డీఈఓ ఉదయబాబు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. భాషలో మౌలిక సామర్థ్యాలైన చదవడం, రాయడంతో పాటు సామర్థ్యాల వారిగా అభ్యసన ఫలితాలను సాధించేలా చూడాలన్నారు. పాఠానికి అవసరమైన పూర్వ భావనలు అంశాలపై అవగాహన కలిగించి ఆయా సబ్జెక్టులకు సంబంధించిన అభ్యసన ఫలితాలను సాధించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థుల గురించి లక్ష్య అనే ప్రత్యేక కార్యక్రమం సైతం ప్రారంభం కాబోతుందని, ఉపాధ్యాయలందరూ పదో తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రయత్నించాలని అన్నారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు ఈ ఉన్నతి అభ్యసనాభివృద్ధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పాఠశాలలోని అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు




పీరియడ్‌ల వారిగా పాఠ్యాంశాల వారిగా ఏ విధమైన బోధన చేయాలో విద్యార్థులలో కనీసం అభ్యసన సామర్థ్యార్థాలు సాధించాలో ఈ శిక్షణ ద్వారా అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు సుభాష్, వెంకటేశ్వర స్వామి, అనురాధ భాయ్, జిల్లాలోఇన అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బ గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్లు,మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సీట్ల కేటాయింపులో బీసీలకు మొండిచేయి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సీట్ల కేటాయింపులో బీసిలకు మొండిచేయి చూపించిందని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నార్ రమేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు పక్కకి పెట్టి 10శాతం ఉన్న రెడ్డి, రావు అగ్రవర్ణాలకు 50శాతం సీట్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటే భారతీయ రాష్ట్ర సమితి కాదని భారతీయ రెడ్డి రావుల



సమితి అని ఎద్దేవా చేశారు. కొత్తగా విడుదల చేసిన లిస్ట్‌ని రద్దు చేసి మళ్లీ కొత్తగా 70 సీట్లు బీసీలకు కేటాయిస్తూ నూతన జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలందరికి ఏకం చేసి చిత్తుగా ఓడిస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోషి శంకర్ పటేల్, బీసి ఉవజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్, బీసి యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మారుతి, సర్పంచ్ సోమేశ్వర్, జిల్లా పటేల్ అధ్యక్షులు నారాయణ, నాయకులు నగోరావు, గౌరయ్య, మొండి, తదితరులు పాల్గొన్నారు.

# కోవలక్ష్మికి టికెట్ కేటాయింపుపై బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

**జైనూర్, ప్రభాతవార్త :**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు సోమవారం మూడోసారి కోవలక్ష్మికి ఎమ్మెల్యే టికెట్ ఖారారు చేస్తూ ప్రకటించడంతో సోమవారం మండల కేంద్రంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కొమురం భీం చౌరస్తాలో అధినేత సీఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. జై కోవలక్ష్మి జైజై కోవలక్ష్మి, కోవలక్ష్మి నాయకత్వం వర్థిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీమ్‌రావు, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు కుమ్మర భగవంతరావు, సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, నేతకాని మహార్ రాష్ట్ర అధికార



ప్రతినిధి జాడి రవీందర్, జైనూర్ సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, అడ్డేసార సర్పంచ్ కినుక రాంషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గేడెం లక్ష్మణ్, మారు, సలీం, హజ్జులాల, జవీడ్ రహీం, కోవ లక్ష్మి అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవలక్ష్మి

**ఆసిఫాబాద్ , ప్రభాతవార్త :**

పేరు : కోవలక్ష్మి పుట్టిన తేది : 06-02-1969సంతానం : ముగ్గురు పెద్దకూతురు అరుణ , సిర్పూర్ (యు) జడ్పీటిసి రెండవ కూతురు మాన్విత, ఎల్ఎల్‌బికుమారుడు : సాయినాథ్, బీబీఏ కోవలక్ష్మి తండ్రి పేరు : కోట్నాక్ భీంరావ్ (గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి), తల్లి భీంబాయి, జన్మ స్థలం వాంకిడి మండలం, బంబారరాజకీయ ప్రస్థానం : 1995లో తిర్యాణి మండలం పంగిడిమాదర నుండి తొలిసారి ఎంపీటిసి 2001 : రెండ సారి పంగిడి మాదర నుండి ఎంపీటీసీ 2002 తిర్యాణి ఎంపీపీగా2006 ఆసిఫాబాద్ సర్పంచ్ 2010 : టీఆర్ఎస్‌లో చేరిక 2013 :రెండోసారి ఆసిఫాబాద్ సర్పంచ్‌గా ఎన్నిక 2014 ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నిక 2019 జూన్ 8న జడ్పీ చైర్మన్‌గా ఎన్నిక కోవలక్ష్మి 1995లో తెగులుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించింది. 1995లో తిర్యాణి మండలం, పండిగి మాదర ఎంపీటీసీగా 2001లో ఎంపీపీగా గెలిచింది. 2006లో తెలుగు దేశం పార్టీ నుండి ఆసిఫాబాద్ సర్పంచ్‌గా ఎలిచింది. 2010 తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరింది. 2013లో టీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఆసిఫాబాద్ సర్పంచ్‌గా గెలిచింది. కోవలక్ష్మి 2014లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుండి పోటి చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సక్కుపై 19055 ఓట్ల మెజారిటిలో గెలిచి,



శాసన సభ్యురాలు అయింది. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో ఆమె కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సక్కు చేతిలో 172 స్వల్ప ఓట్ల తేడాలో ఓడిపోయింది.. 2019లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో జైనూర్ జడ్పీటిసి స్థానం నుండి ఏకగ్రీవంగా ఎన్నికై కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైంది.

ఆత్రం సక్కు

2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి 172 స్వల్ప ఓట్ల తేడాతో టీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిపై గెలుపొందారు. అనంతరం టీఆర్ఎస్‌లోకి వెళ్లారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించారు. కానీ నియోజకవర్గంలో ఆదివాసులకే ప్రాముఖ్యత ఇవ్వడంతో కొందరివాడుగా మిగిలిపోయారు. కింది క్యాడర్‌పై దృష్టి సారించకపోవడంతో కొంత వ్యతిరేక ఏర్పడింది.

## వేములవాడ వార్త

# నాగదేవతను దర్శించుకున్న ఆది శ్రీనివాస్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



నాగపంచమిని పురస్కరించుకొని వేములవాడ పట్టణం భగవంతరావునగర్‌లోని గాయత్రిమాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సోమవారం దర్శించుకొని పాలాభిషేకం చేసి గాయత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి సకాలంలో పాడి పంటలు పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని కోరుకున్నారు. వారివెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, పట్టణ ప్రధాన కారనయదర్శి కనికరపు రాకేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాముగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు అరుణ, భాస్కర్, భాగ్యలక్ష్మి, ఆలియాఅమ్మ, భాగ్యలక్ష్మి, వాణి, మాధవి, అమృతమ్మ, తదితరులు ఉన్నారు.

# వేములవాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీనర్సింహారావు

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ టిఆర్ఎస్ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మినర్సింహరావు పేరును సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. చల్మెడ పేరు మీడియా ముఖంగా ప్రకటించగానే వేములవాడలో ఆయన వర్గం సంబురాల్లోతెలారు. పెద్ద ఎత్తున పట్టణంలో బాణాసంచాలు కాల్చి వందలాది మందితో బైక్‌ర్యాలీ చెపట్టారు. అభ్యర్థిగా ప్రకటించిన రోజున వేములవాడ చేరుకున్న చల్మెడకు నంది కమాన్ వద్ద పార్టీ



కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ర్యాలీగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**జైనూర్, ప్రభాతవార్త :**



మండలంలో సోమవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పాముల పుట్టవద్దకు వెళ్లి పాలు పోసి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. నాగదేవత చల్లగా చూడాలని మొక్కుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం మండల కేంద్రంలో పాటు గ్రామాల్లో ఉయ్యాలలు కట్టి ఉత్సాహంగా ఉయ్యాల ఊగుతూ పాటలు పాడుతూ ఎంతో సంబరంగా నాగపంచమి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మంథని బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధు

## - అధికారికంగా ప్రకటించిన కెసిఆర్

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఇంఛార్జీ జడ్పీ చైర్మన్ పుట్ట మదును సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ భవన్‌లో అధికారికంగా ప్రకటించారు. గత కొంతకాలంగా టికెట్ విషయంలో కొనసాగుతున్న సంగిద్దత కెసిఆర్ ప్రకటనతో పటాపంచలైంది. పుట్ట మధుపేరు అధికారికంగా పార్టీ ప్రకటించిన వెంటనే మంథనిలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధుకు టికెట్ రావటంతో ఒక్క సారిగా బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. గతంలో రెండుసార్లు టిఆర్ఎస్ టికెట్‌పైన పుట్ట మధు పోటీ చేయగా ఒకసారి ఓటమిపాలు కాగా ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

### - పుట్ట మధు రాజకీయ ప్రస్థానం

పుట్ట మధు 1972 ఏప్రిల్1న మంథని పట్టణంలోని ఎరుకలగూడెంకు చెందిన పుట్ట రాయలింగు లింగమ్మ దంపతులకు జన్మించాడు. బార్య శైలజ, కుమారుడు శ్రీహర్ష, మౌమిత ఉన్నారు. ప్రస్తుతం బార్య పుట్ట శైలజ మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. పుట్ట మదు పదవతరగతి వరకు మంథని ప్రభుత్వహైస్కూల్‌లో చదివారు ఆనాడే హస్కూల్ అధ్యక్షుని ఎన్నికైనారు. తర్వాత పాలిటెక్నిక్‌లో చేరి మధ్యలోనే ఆపివేశారు. రాజకీయాల్లో చేరి నీటి సంఘం చైర్మన్‌గా ఎన్నికైనారు. 2001లో కాంగ్రెస్ పార్టీనుండి ఎంపిటిసిగా గెలిచి ఎంపిపిగా ఎన్నికైనారు. తరువాత 2006లో కాంగ్రెస్ పార్టీ నుండి జడ్పీటీసీగా పోటీ చేసి విజయం





సాధించారు. అదేవిధంగా 2009 లో ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేసి రెండవ స్థానంలో నిలిచి 50వేలకు పైగా ఓట్లు సాధించాడు. 2014లో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ 19వేల మెజార్టీతో విజయం సాధించి ఎమ్మెల్యేగా తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టాడు. తరువాత 2018లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి పాలైనారు. 2019లో కమాన్‌పూర్ జడ్పీటీసీగా విజయం సాధించి పెద్దపల్లి జడ్పీచైర్మన్‌గా ఎన్నికైనారు. తిరిగి 2023డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్ట మదును అధిష్టానం బరిలో నిలిపింది.

# మంథని వార్త



## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే మహిళలు గ్రామ శివారు, ఆలయాల్లో ఉన్న పుట్టల వద్దకు చేరుకోని, నాగుల పంచమి పురస్కరించుకోని ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి,తమ మంగళ్యాన్ని, పిల్ల పాపలను చల్లంగా చూడాలని నాగదేవతకు పూజలు చేశారు. దీంతో గ్రామాల్లో పండుగా వాతవరణం నెలకొంది.

## మూసాయిదా ఓటర్ల జాబితాను గ్రామపంచాయితీల్లో పబ్లిష్ చేయాలి

మంథని - ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే వారికి సంబంధించిన ముసాయిదా ఓటరు లిస్టును బిఎల్ఓలు వారి పరిధిలోని గ్రామపంచాయితీల్లో పోలింగ్‌కే ంద్రాల్లో పబ్లిష్ చేయాలని ఆర్డీవో హనుమనాయక్ తెలిపారు. సోమవారం మంథని ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిదులతో తాహసీల్దార్లతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన తాహసీల్దార్లకు ఆయా మండలాల ముసాయిదా ఓటర్ లిస్టును అందించటం జరిగిందన్నారు. తాహసీల్దార్లు సంబంధిత బిఎల్ఓలకు ఓటర్ లిస్టును అందించి వారి ద్వార



గ్రామపంచాయతీల్లో పబ్లిష్ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి,సిపిఎం పార్టీలకు చెందిన ప్రతినిధులు

## బీసీ బందు చెక్కుల అందజేత..

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో బీసీ బందు చెక్కులను అందజేసినట్లు సర్పంచ్ మంథెన సంతోష్ తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో అర్హులైనా కులవృత్తులకు రూ. లక్ష చెక్కులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన సందు వసంత, మారుపాక బాలకిసాన్‌లకు చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఈ పథం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన చేస్తున్నాడనీ, వచ్చే ఎన్నికల్లో సైతం మూడో సారి సీఎం పదవిని దక్కేలా కార్యకర్తగా పాటు పడుతామన్నారు. ఈ చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లె మంజుల,నాయకులు రవీందర్‌రెడ్డి, మంథెన రమేష్, మల్లేశం, రాగల్ల వెంకటి, నారాయణ, మిద్ద భూమయ్య, పారుపల్లి మాధవరెడ్డి, లింగయ్య, లచ్చయ్య, దేవయ్య,గంగయ్య,రాములు ఉన్నారు.

## ఎన్నికల కోడ్‌కు ముందే పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి

కోనరావుపేట,ప్రభాతవార్త

ఎన్నికల కోడ్‌కు ముందే ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రమనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కోనరావుపేట మండలంలో ఆయన టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో తీవ్ర ఉదాసీనత వైఖరిని అవలంభిస్తోందని అన్నారు. గత 8 ఏళ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 6 ఏళ్లుగా బదిలీ ప్రక్రియ నిర్వహించడం లేదన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం నిర్వహించకపోవడం, విద్యార్థులకు నాణ్యమైనా విద్య అందడం లేదన్నారు. సీపీఎస్ విధానాన్ని అంతం చేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేపట్టాలన్నారు. నూతన పీఆర్సీ కమిషన్ వెంటనే ప్రకటించి, ఐఆర్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగూరి దేవేందర్, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ వేణుగోపాలక్, జిల్లా ఉపాధ్యక్షులు సత్తు రవీందర్, సుల్తాన్ శ్రీనివాస్, రాజేందర్,శ్రీపతి, భూమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కాలనీలో బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యైటింక్లయిన్‌కాలనీలో బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం సంబురాలు జరుపుకున్నారు. 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపడుతున్న అభివృద్ధిని చూసి పార్టీ అధిష్టానం మళ్లీ అవకాశం కల్పించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ రామగుండం అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకుందామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుడేల్లి రాంచందర్, హరిహర, మారుపాక రాజయ్య, రఫీక్, రవి, విశ్వనాథ్, హరిదాస్, సాంబయ్య, శంకర్, స్వర్ణలత, గుడేపు స్వరూప, శారద తదితరులున్నారు.

## 11వ వేతన ఏరియర్స్ చెల్లింపులో జాప్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

11వ వేతన ఏరియర్స్ చెల్లింపుల్లో సింగరేణి జాప్యం చేస్తుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.విశ్వనాథ్ అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై నల్లబ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలిపి, గని మెనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా యాజమాన్యం ఏరియర్స్ చెల్లించాలని, 35శాతం లాభాల వాటా చెల్లింపులకు వెంటనే సర్క్యులర్ విడుదల చేసి ఆగస్టు జీతాలతో ఇవ్వాలనివారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు గుండేటి మల్లేశం, పంభోజి ప్రసాద్, 11వ ఇంక్లయిన్ పిట్ సెక్రటరీ రాయనర్సు, సంపత్, మురళీ తదితరులున్నారు.

## మేజిక్ రాజాను వరించిన మరో అవార్డు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బహుముఖ ప్రజ్ఞాశాలి, వ్యాఖ్యాత, కళాకారుడు మేజిక్ రాజా మరో అవార్డును సాధించారు. ప్రపంచ జానపద కళల దినోత్సవం, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ ఫిలీం భవన్‌లో నిర్వహించే కార్యక్రమంలో మేజిక్ రాజాకు వేదిక వాచస్పతి అవార్డు ప్రదానం చేయనున్నట్లు అకాడమీ అధ్యక్షుడు జి.కృపాదానం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా రాజా ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్‌క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ రాజాకు అభినందనలు తెలిపారు.

# చల్మెడకు టికెట్ కేటాయించడం పట్ల బిఆర్ఎస్ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ టికెట్ చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు కేటాయించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం టపాసులు కాల్చి సంబురాలు జరిపారు. అలాగే లింగంపేట గ్రామంలో కూడా టపాసులు కాల్చారు. కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ కరీంనగర్‌లోని చల్మెడ వైద్య సంస్థను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న లక్ష్మీ నర్సింహ రావుకు టికెట్ రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మ్యాకల పర్శ రాములు, లింగంపల్లి సత్తయ్య, వైస్ ఎంపిపి అబ్రహం, లింగంపేట ఎంపిటిసి రమేష్



రావు, బిఆర్ఎస్ నాయకులు వెంగళ కొమురయ్య గౌడ్, నర్సా రెడ్డి, గాజుల సత్తయ్య, లింగంపల్లి బాబు, లక్ష్మణ్ రావు, బొప్ప వెంకన్న, శంకర్ తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## అభ్యర్థి దరఖాస్తు పత్రాలను అందించిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం అసెంబ్లీ నుంచి అభ్యర్థి దరఖాస్తు పత్రాలను గాంధీ భవన్‌లో ఐఎన్‌టియుసి శ్రేణులతో కలిసి రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ సోమవారం అందజేశారు. ఐఎన్‌టియుసి కోటాలో రామగుండం నుంచి తనకు అవకాశం కల్పిస్తారని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## కొడిమ్యాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సోమవారం చొప్పదండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను సిఎం కెసిఆర్ ప్రకటించడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పూనుగోటి కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, మండల వైస్ ఎంపిపి ప్రసాద్, ఎంపిటిసిలు, నాయకులు తిరుపతిరెడ్డి, స్వామి ,మహేష్, రాజ్‌కుమార్, రాజేశం, సాయి, నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో నాగుల పంచమి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నాగమ్మ చూపు తమకు సౌభాగ్యం అని, శ్రావణ మాసంలో ఐదవ రోజు శుద్ధ పంచమి రోజున మహిళలు నాగ పంచమి జరుపుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో పండగ వాతావరణం నెలకొన్నది. మహిళలు పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో బండపల్లి వెంకటేశ్వర స్వామి, మల్యాల వెంకటేశ్వర స్వామి, లింగంపేట సీతారామ స్వామి ఆలయం, మహాలక్ష్మి ఆలయం, మూడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, నర్సింగాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం, ఎన్గల్ శివాలయం భక్తులతో కిటకిటలాడాయి.

## శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 23న జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లాలోని యాదవ సోదర సోదరీమణులు, యువత, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్స్ అధిక సంఖ్యలో తరలి వచ్చి శతాబ్ది ఉత్సవాలను జిల్లాలో జయప్రదం చేయాలని, పెద్దపల్లి గడ్డ మీద నుంచి యాదవుల సత్తా ఏంటో నిరూపించాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్

## సంతోషం వ్యక్తం చేస్తున్న జగిత్యాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థిగా జగిత్యాల ఎమ్మెల్యే వైద్యులు ఎం సంజయ్ కుమార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం పట్ల జగిత్యాల నియోజక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగ సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల జాబిత ప్రకటిస్తారని తెలుపడంతో గత పది రోజుల నుండి జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే వైద్యులు సంజయ్ కుమార్ నా లేదా ఇంక ఎవరినైన ప్రకటిస్తారో కొంత సందిగ్దంలో ఉన్న విషయం తెలిసిందే. కొన్ని పత్రి కలలో వార్త కాదు. మొదటి దపా సిఎం కేసిఆర్ ప్రకటించే పేర్లలో సంజయ్ కుమార్ పేరు లేక పోవడంతో బిఆర్ఎస్ శ్రేణులు అసంతృప్తికి గురైనారు. ఒక దశలో ఎమ్మెల్యే సంజయ్ కుమర్ ఓ సమావేశంలో టికెట్ వచ్చిన రాకపోయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. సోమవారం సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిగా అందులో జగిత్యాల అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్ పేరు ఉండడంతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యర్తలు జగిత్యాల నియోజక వర్గంలోని గ్రామలతో పాటు జగిత్యాల పట్టణంలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించి ప్రాదాన కూడల్లలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంభరాలు చేసుకున్నారు.

## సిఎం కెసిఆర్ జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థిగా సంజయ్‌కుమార్‌ను

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రస్తుత ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మరొకసారి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ జగిత్యాల పట్టణ మున్సిపల్ పాలకవర్గం, పట్టణ పార్టీ కార్యవర్గం, యూత్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరిపి అనంతరం జగిత్యాల పట్టణంలో కొత్తబస్టాండ్, పాత బస్టాండ్, తీన్ ఖనీ, మీదుగా భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ చేశారు. జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రస్తుత ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌కు మరొకసారి అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ తిప్పన్నపేట గ్రామంలో బాణాసంచాతో పేల్చి సంబరాలు జరిపిన గ్రామ యువకులు.



## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర ఆలయ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ నేతికుంట జలపతి భూమి పూజ చేశారు. గ్రామంలో 50 సంవత్సరాల క్రితం కోమటికుంట చెరువు ఆవరణలో అప్పటి పెద్దలు ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం శిథిలావర్థకు చేరగా, గ్రామ సర్పంచ్ నేతికుంట జలపతి ఆధ్వర్యంలో నూతన ఆలయానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంరెడ్డి వెంకట్ రెడ్డి, మండల రజక సంఘం అధ్యక్షులు సుద్దాల నర్సయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తయ్య, వనపర్తి సతీష్, విట్టల్, పుట్టయ్య, సాగర్, వనపర్తి మల్లేశం, మారుపాక పరుశ రాములు, పుట్టయ్య, మారుపాక సాగర్, వనపర్తి దేవయ్య, వనపర్తి రామస్వామి, వనపర్తి రమేష్, మారుపాక మల్లేశం, మారుపాక రామచంద్రం, మారుపాక బిక్షపతి, మారుపాక శంకరయ్య, ప్రశాంత్ తదితరులున్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లా మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న 77 ఏ4 మద ్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్తులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి దరఖాస్తు దారులు, ఎక్సైజ్, ఫైర్, వైద్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

**- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 21 ధరఖాస్తులను అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత స్వీకరించి సత్వర పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ధరఖాస్తులపై ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని,ప్రజలు అందించిన ధరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్య నిజమైనదా కాదా అనే విషయాన్ని పరిశీలించి లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# అస్థి తగాదాలు విషయంలో చట్ట పరమైన చర్యలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** భూ తగాదాలు, అస్థి విషయంలో చట్ట ప్రకారం నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటు బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అధికారులకు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించి జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ బాధితుల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోను చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తునే అసాంఘిక శక్తులు నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తు శాంతి భద్రతల సమస్యల తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పి తెలిపారు.

# పొగాకు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ**

**- విద్యార్థులలో మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పొగాకు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పొగాకు నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. పొగాకు నియంత్రణ కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల వారు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ పొగాకు నియంత్రణ కోసం చేపట్టే సమావేశాలు అనంతరం తీసుకున్న చర్యలపై శాఖల వారీగా నివేదికలు తయారు చేసి సమర్పించాలని అన్నారు. మైనర్లు, పిల్లలు పొగాకు బారీన పడకుండా జాగ్రత్తగా వహించాలని అన్నారు. స్కూల్ దగ్గర ఉన్న కిరాణ, పాన్ షాపులను తనిఖీ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల వారికి సిగరేట్లు విక్రయించడానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న పాన్ డబ్బాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని సూచించారు. పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 సెక్షన్ 4 ప్రకారం బహిరంగ ప్రదేశాలలో, కార్యాలయాలలో పొగాకు తాగడం నేరమని, సెక్షన్ 5 ప్రకారం పొగాకు ఉత్పత్తుల ప్రకటనలు నిషేధించాలని, కిరాణా షాపుల వద్ద ఎక్కడ సిగరేట్ ప్యాకెట్ల ప్రచారం నిర్వహించడానికి వీలు లేదని, సెక్షన్ 6 ప్రకారం 18 సంవత్సరాల కంటే చిన్న పిల్లలకు అమ్మడం నేరమని, స్కూల్లు, కాలేజీల ఆవరణ నుంచి 100 గజాల వరకు ఉత్పత్తులను అమ్మరాదని, ఈ చట్టాలను పకడ్బందీగా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా నోడల్ అధికారి, ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ మధూకర్ రెడ్డి, డిఈఎంఓ వెంకటేశ్వర్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ రెడ్డి, ఎస్‌టిఓ గోవర్ధన్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజగోపాల్, మంథని ఎండిఓ రమేష్, సుల్తానాబాద్ ఎండిఓ శశికళ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్, కమర్షియల్ ట్యాక్స్, కార్మిక శాఖ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆగస్టు 31లోగా బాల పురస్కార్ అవార్డు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2023 కోసం అర్హత గల బాల, బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ధైర్య సాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి తదితర అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాల, బాలికలకు అందించే ప్రధాన మంత్రి రాష్ట్రీ బాల పురస్కార్ అవార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ మేరకు నామినేషన్లు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 31తేదీలోగా సమర్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాల, బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డ్స్ పంపిణీ



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల వెల్ఫేర్ ట్రస్ట్ సలహా మండలి సభ్యులు పి.వి.రాజ్‌కుమార్ కోరుట్ల బార్ సభ్యులకు సోమవారం హెల్త్ కార్డ్ స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సలహా మండలి సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అప్పటి రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పాత్రని గుర్తించి న్యాయవాదుల సంక్షేమం కొరకు రూ. 100కోట్లు కేటాయించారన్నారు. న్యాయవాదుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని హెల్త్ ఇన్సూరెన్స్ చేశారని, నాటి నుండి ప్రతి సంవత్సరం హెల్త్ కార్డ్స్ ప్రభుత్వ సహకారంతో న్యాయవాదులకు అందజేస్తున్నారన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన న్యాయవాదులకు పది లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడానికి కృషి చేసిన ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్ది నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్, తోకల రమేష్, కటుకం రాజేంద్రప్రసాద్, గంగుల రాంగోపాల్, షేర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 30లోగా బిసి డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆగస్టు 30లోగా బిసి డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని డిగ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రవంతి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం మహాత్మ జ్యోతి బాపూలే బిసి సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలను పెద్దపల్లి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం సిఎం, బిఎస్సీ కోర్సులలో ప్రవేశ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆగస్టు 30లోగా ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9959383509 నెంబర్‌లో లేదా గురుకుల డిగ్రీ కళాశాల చిరునామా ఇంటి నెంబర్ 60-20/ఎఫ్1,ఎఫ్2 శాస్త్రి నగర్, సుల్తానాబాద్‌లో సంప్రదించాలని తెలిపారు.

# రామగుండం పాత కాపుకే దక్కింది

- చందర్ నాలుగోసారి పోటీ
- రెండు సార్లు కారు పార్టీ, రెండు సార్లు సింహం పార్టీ
- ఈ సారి గెలుస్తే నిజమైన గెలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి కోరుకంటి చందర్‌కే టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. పార్టీ అధినేత కెసిఆర్ సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో ప్రకటించారు. పార్టీ మొదలైన తొలి నాటి నుంచి కోరుకంటి చందర్ బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషించారు. ఉద్యమం సమయంలో కూడా తనదైన శైలిలో ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన సేవలు గుర్తించిన కారు పార్టీ 2009లో అప్పటి టిఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించింది. అయితే ఆ రోజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సొమారపు సత్యనారాయణ 32479 ఓట్లు సాధించి గెలుపొందారు. ఆ ఎన్నికలలో రెండవ స్థానంలో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా కౌశిక హరి 30259 ఓట్లు సాధించగా, మూడవ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాబర్ సలీం పాషా 23283 ఓట్లు సాధించగా, టిఆర్ఎస్ పార్టీ నండుచి పోటీ చేసిన కోరుకంటి చందర్ 15984 ఓట్లు సాధించి నాల్గవ స్థానంలో నిలిచి డిపాజిట్ కొల్పోయారు. ఆ తరువాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రామగుండం నుంచి టిఆర్ఎస్ పార్ట అభ్యర్థిగా సొమారపు సత్యనారాయణ పోటీ చేసి 35789 ఓట్లు సాధించి విజయం సాధించాడు. రెండవ స్థానంలో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా సింహం గుర్తుతో పోటీ చేసి 33494 ఓట్లు సాధించి కసి తీసుకున్నారు. అయితే ఈ ఎన్నికలలో కేవలం 2295 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యాడు. మళ్లీ అదే పట్టుదలతో పట్టువదలని విక్రమార్కుడిలా తిరిగి 2018 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో సింహం గుర్తుతో పోటీకి దిగి ఆవురావుమన్న చందర్ ఎవరికీ అందని విధంగా 61400 ఓట్లు సాధించి రామగుండం కాదు అంతకు ముందు ఉన్న మేడారం నియోజక వర్గం చరిత్రలో కూడా సాధించని విధంగా 26419 ఓట్ల మెజారిటీ సాధించి తిరుగు లేని మెజారిటీతో విజయం సాధించిన కోరుకంటి చందర్ ఈ సారి గెలుపు ఆయనకు మాత్రమే కాదు రామగుండంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తయారయ్యే అవకాశాల ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి గ్రామ సమీపంలో గల పుట్టలలో పాలుపోసి నాగదేవతకు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ సోదరుల కళ్లను పాలతో కడిగి నిండు నూరెళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. గ్రామాల్లోని ఆలయాల్లో నాగులపంచమిని పురస్కరించుకుని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక పురాతన ఆలయమైన శ్రీ జఠాశంకర ఆలయం, శ్రీపశుపతినాథ్ శివాలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివచ్చారు.

# డ్రైనేజీ పనులకు భూమిపూజ

ముధోల్, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్‌లో జిల్లా పరిషత్ నిధులు రూ.2 లక్షలతో మంజూరైన డ్రైనేజీ పనులకు సోమవారం ప్రజాప్రతినిధులు భూమిపూజ చేసి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌లు నరేంధర్‌రెడ్డి, కపిల్, భీంరావు పటేల్, ఫ్యాక్స్ డైరెక్టర్ సుధీర్‌రఎడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ బరిలో.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా.. పాడి కౌశిక్‌రెడ్డి పేరు ఖరారు..

## నియోజకవర్గంలో సంబరాలు.. బాణసంచా పేలుస్తూ.. స్వీట్ల పంపిణీ..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:







అధ్యాత్మిక భావాలలో అగ్రగణ్యుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, అసలే శ్రావణ మాసం, ఆపై నాగుల పంచమి రోజు మంచిదని, దనుర్‌లగ్న ముహుర్తంలో రేపు జరగబోయే శాసనసభ ఎన్నికలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోమవారం జంబో జాబితా 115 మంది అభ్యర్థుల పేర్లను విడుదల చేసారు. ఆ లిస్ట్‌లో కరీంనగర్ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పేరును ముఖ్యమంత్రి కేసిఆర్ ఖరారు చేయడంతో నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రాలలో బాణసంచా కాలుస్తూ, అంబరాన్నంటే సంబరాలతో స్వీట్లు పంపిణీ చేసారు.

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన పార్టీ రాష్ట్ర కార్యలయానికి విడుదల చేసిన పాడి కౌశిక్‌రెడ్డి బయోడేటాలో ఈ కింది విధంగా పేర్కొన్నారు.

పేరు : పాడి కౌశిక్‌రెడ్డి,
తల్లిదండ్రులు : పాడి శైలజ–సాయినాథ్‌రెడ్డి,
భార్య : పాడి శాలిని రెడ్డి,
కూతురు : పాడి శ్రీనిక రెడ్డి,
పుట్టిన తేది : 21-12-1984,
విద్యార్హతలు : బికాం, ఎంబిఎ,
స్వగ్రామం/నివాసం : వీణవంక (గ్రామం)
వీణవంక (మండలం), కరీంనగర్ (జిల్లా),
ప్రస్తుత పదువులు : ఎమ్మెల్సీ, తెలంగాణ శాసనమండలి విప్, బిఆర్ఎస్ పార్టీ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి.

### క్రికెటర్ నుండి పొలిటిషియన్ గా ప్రస్థానం....

పాడి కౌశిక్‌రెడ్డి పూర్తి గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తి, హైద్రాబాద్‌లో ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం చేసారు. తండ్రి సాయినాథ్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తొలి దినాలలోనే చేరి కొనసాగుతూ వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో క్రీయశీలక భూమిక పోషించి, నాటి ఉద్యమనేత కేసిఆర్ బాటలో ఆయన నడిచారు. 2002లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి కమాలాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ తరుపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపులో సాయినాథ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. అభ్యర్థి కౌశిక్‌రెడ్డికి చిన్ననాటి నుండి క్రికెట్ ఆట అంటే అమితమైన ప్రేమ, ఆసక్తి. చిన్నతనం నుండి క్రికెట్‌పై మమకారం పెంచుకుని, క్రికెట్ ఆటలో రాణించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో భారత్ తరుపున క్రికెట్ ఆడారు.

పాడి కౌశిక్‌రెడ్డి 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేస్తూ, స్థానిక సమస్యలు, ప్రజా సమస్యలు వాటి పరిష్కారం చేస్తూ ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పర్చుకున్నాడు. నియోజకవర్గంలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. రైతాంగ సమస్యలపై అవగాహన పెంచుకున్నారు. యువనేతగా నాయకత్వ లక్షణాలు పెంచుకుని, కాంగ్రెస్ అధిష్టానంలోని పెద్దల మన్నలను పొందాడు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, ఆయన ప్రత్యర్థి ఈటల రాజేందర్‌పై 62వేల ఓట్లు సాధించి ఓటమి పాలయ్యాడు.

### కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక..

పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి 2021, జూలై 21న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమక్షంలో తన అనుచరులతో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2021లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పోటీ చేసిన అభ్యర్థి తరుపున గెలుపుకు కృషి చేసారు. నియోజకవర్గంలో యుత్ ఫాలోయింగ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్నాడు.

### ఎమ్మెల్సీ, శాసనమండలి విప్‌గా అవకాశం..

పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో 2021 డిసెంబర్ 2న శాసనమండలిలో ఎమ్మెల్సీ ఎన్నికయ్యారు. 2023 మార్చి 4న ప్రభుత్వ విప్‌గా సిఎం కేసిఆర్ కౌశిక్‌రెడ్డిని నియామకం చేసారు. 2023 ఏప్రిల్ 19న హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా పార్టీ అధినేత కేసిఆర్ బాధ్యతలు కౌశిక్‌రెడ్డికి అప్పగించారు. ఆనాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుండి కొట్లాది రూపాయల నిధులు నియోజకవర్గానికి మంజూరు చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో కౌశిక్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. చిన్న చిన్న ఆటంకాలు ఎదురైనప్పటికి ఎంత మంది హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే స్థానానికి పోటి పడిన రాష్ట్ర అధినేత సిఎం కేసిఆర్ ఆశీస్సులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జమ్మికుంట సభలో ప్రకటించిన మాటకు కట్టుబడి ఆయనతో పాటు ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఆశీస్సులతో కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ సంపాదించడంలో విజయం సాధించారు. వీరందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు కౌశిక్‌రెడ్డి తెలిపి, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులు తీసుకున్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యేగా పోటీలో నిలబడత

## - అజ్మీర రేఖాశ్యామ్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :

సోమవారం రోజున బీఆర్ఎస్ ప్రభుత్వం ఖానాపూర్ నియోజకవర్గం అభ్యర్థిగా భుక్యా జాన్సన్ నాయక్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రకటన అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ నివాసంలో తన అనుచరులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. వచ్చే ఎన్నికల్లో తన అభిమానుల కోరిక మేరకు తప్పనిసరిగా ఖానాపూర్ ఎమ్మెల్యే పోటీలో నిలబడి గెలుస్తానని రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. త్వరలోనే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి ఏ పార్టీ నుంచి నిలబడతాను అనే విషయాలు తెలియజేస్తానన్నారు.

